తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
31 జులై 2025
పేజీలు : 8
Follow :

## పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ మానిటరింగ్ చేయాలి



○ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

○ ప్రతి గర్భిణీ మహిళ అంగన్వాడి కేంద్రాలలో నమోదు అయ్యేలా చూడాలి

**పెద్దపల్లి,జూలై 30(జనంసాక్షి) :** జిల్లాలో 5 సంవత్సరాల వయస్సు లోపు పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంక్షేమ శాఖ పని తీరు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భం గా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలోని 5 సంవత్సరాల లోపు పిల్లలందరి ఎత్తు, బరువు రెగ్యులర్ గా చెక్ చేయాలని, ప్రైవేట్ పాఠశాలల్లో చదివే పిల్లలను కూడా తప్పనిసరిగా చెక్ చేసి సామ్ (బరువు తక్కువ), మామ్ (ఎత్తు తక్కువ) పిల్లలను గుర్తించాలని అన్నారు.ప్రతి నెలా ప్రైవేట్ పాఠశాలలో చదివే పిల్లల ఎదుగుదల మానిటరింగ్ కోసం షెడ్యూల్ తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పోషక లోపం ఉన్న పిల్లలకు తప్పనిసరిగా బాలామృతం ప్లస్ సరఫరా చేయాలని అన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీల నమోదు 100% ఉండాలని, మంథని సెక్టార్ లో 66 గర్భిణుల రిజిస్ట్రేషన్ జరిగితే, సుల్తానాబాద్,గర్రెపల్లి వంటి సెక్టార్ లలో 170 పైగా జరుగుతున్నాయని , లోపాలను గుర్తించి పూర్తి స్థాయిలో ప్రతి గర్భిణీ మహిళ అంగన్వాడీ కేంద్రంలో నమోదయ్యేలా చూడాలని అన్నారు.ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు సమన్వయంతో పని చేయాలని, ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ జరిగిన ప్రతి గర్భిణీ మహిళ తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రంలో రిజిస్టర్ కావాలని కలెక్టర్ తెలిపారు. గర్భిణిగా ఉన్నప్పుడు అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారం తీసుకుంటే పిల్లల ఎదుగుదల బాగుంటుందని ప్రచారం చేయాలని అన్నారు.గర్భిణీ మహిళల రిజిస్ట్రేషన్ తో పాటు ప్రతి నెలా 21 రోజులు అంగన్వాడీ కేంద్రానికి తప్పనిసరిగా వచ్చేలా ఫాలో అప్ చేసుకోవాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రానికి తక్కువగా వచ్చే గర్భిణులను ట్రాక్ చేయాలని, ప్రతి గర్భిణీ మహిళకు పౌష్టికాహారం అందించాలని అన్నారు.అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల అటెండెన్స్ తక్కువగా ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గర్భిణీ మహిళలు, బాలింతలు,5 సంవత్సరాల లోపు పిల్లలకు పౌష్టికాహారం అందించడం కోసమే అంగన్వాడీ వ్యవస్థ ఏర్పాటు చేశామని, పిల్లలు అంగన్వాడీ కేంద్రానికి రాకపోతే వారి పోషణ సరిగ్గా ఎలా ఉంటుందని కలెక్టర్ ప్రశ్నించారు. అంగన్వాడీ కేంద్రంలో నమోదైన పిల్లల హాజరు వివరాలను రెగ్యులర్ గా సిడిపిఓ, సూపర్ వైజర్లు రివ్యూ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అంగన్వాడి సెంటర్ లో అవసరమైన పౌష్టికాహారం నిల్వలు, త్రాగు నీటి సరఫరా చెక్ చేసుకోవాలని అన్నారు. సూపర్ వైజర్లు ప్రతి రోజూ రెండు అంగన్ వాడి కేంద్రాలను తనిఖీ చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత పాటించడం యొక్క ప్రాముఖ్యత గురించి సిబ్బందికి అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రాజన్న సేవలో మహబూబాబాద్ ఎమ్మెల్యే

**వేములవాడ (జనంసాక్షి):** వేములవాడలోని రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ కుటుంబసభ్యులతో కలిసి స్వామి వార్ల దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం అర్చకులు స్వస్తి వచన పూర్వకంగా ఎమ్మెల్యేను ఆహ్వానించారు. అనంతరం కళ్యాణ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ వారికి శేష వస్త్రం కప్పి, స్వామి వారి ప్రసాదాన్ని అందించారు. దర్శనానికి విచ్చేసిన ఎమ్మెల్యేని ఆలయ ఈ ఓ రాధా బాయి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆలయం లో పవిత్రమైన కోడె మొక్కు ను ఎమ్మెల్యే సమర్పించారు. వీరి వెంట ఆలయ ఇన్స్పెక్టర్ నూగూరి నరేందర్, ప్రోటోకాల్ విభాగం సీనియర్ అసిస్టెంట్ మహేష్, జూనియర్ అసిస్టెంట్ సింహాచారి ఇతర ఆలయ సిబ్బంది ఉన్నారు.

## చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

### ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్




**గోదావరిఖని, జనంసాక్షి:** స్థానిక గౌతమినగర్‌లోని కేసీ పుల్లయ్య విద్యాలయ పాఠశాలను బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 'ఈ తరం విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోను రాణించాలని' ఆకాంక్షించారు.క్రీడలతో శారీరక ఆరోగ్యం, మానసిక స్థయిర్యం పెరుగుతాయని, క్రీడలు పోటీతత్వాన్ని పెంపొందించేలా చేస్తాయని పేర్కొన్నారు.పాఠశాల నిర్వహకులకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే మంచి భవిష్యత్తు కోసం విద్యార్థులకు శ్రద్ధగా విద్యను అందించాలని,మౌలిక వసతుల కల్పనకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎత్తిపోతల పథకం ప్రారంభానికి ఏర్పాట్లు..

### రామగుండం ఎంఎస్ రాజ్‌ఠాకూర్..కలెక్టర్ శ్రీహర్ష..

### 3న పెద్దపల్లి జిల్లాలో నీటిపారుదలశాఖ మంత్రి పర్యటనకు అవకాశం



7

## డ్రైవర్లు చిన్నతప్పు చేసినా పాఠశాల యాజమాన్యానిదే బాధ్యత..

○ బస్సులోను తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలను అమర్చాలి..

○ డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి.. ○ పెద్దపల్లి డీసీపీ కరుణాకర్..





**గోదావరిఖని, జనంసాక్షి:** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని స్కూల్, కళాశాల యజమానులు..బస్ డ్రైవర్లకు అవగాహన సదస్సు గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో అడ్డగుంటపల్లిలోని ఆద్య బంకెట్ హాల్‌లో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పాఠశాలలకు పలు ఆదేశాలు, సూచనలు చేశారు.స్కూల్, యాజమాన్యాలు నైపుణ్యం గల డ్రైవర్లను నియమించుకోవాలని, పిల్లలను బస్సు ఎక్కించేటప్పుడు, దించేటప్పుడు నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే బస్సులను నిలుపుదల చేయాలన్నారు. డ్రైవర్లు ఓవర్ టేకింగ్ చేయవద్దని సూచించారు.బస్సు డ్రైవర్లు మద్యం సేవించి, సెల్ఫోన్లు ఉపయోగించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బస్ లలో ఫస్ట్ ఎయిడ్ కిట్, ఫైర్ సిలిండర్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలన్నారు.బస్సులో సీట్లకు సరిపడా విద్యార్థులను మాత్రమే తీసుకెళ్లాలని డీసీపీ పేర్కొన్నారు. స్కూల్ బస్సు డ్రైవర్‌లకు పోలీస్ తరుపున ముఖ్యమైన సూచనలు చేశారు.పిల్లల భద్రత కోసం ట్రాఫిక్ నియమాలను పాటించాలి,విద్యార్థులను ఎక్కించేటప్పుడు..దించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి..బస్సును క్రమంతప్పకుండా తనిఖీ చేయాలి.ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సిగ్నల్స్ వద్ద, మూలమలుపుల వద్ద, ప్రధాన కూడల్లా వద్ద వేగాన్ని నియంత్రించండి.విద్యార్థుల భద్రత కోసం విద్యార్థులు బస్సు ఎక్కేటప్పుడు,దిగేటప్పుడు జాగ్రత్త వహించండి.బస్ పూర్తిగా ఆగిన తరువాత పిల్లలను ఎక్కించడం, దించడం కోసం ఒక వ్యక్తిని విద్యార్థులకు సహాయంగా ఏర్పాటు చేయాలి. బస్సును ప్రతిరోజూ తనిఖీ చేయండి.టైర్లు, బ్రేక్లు,ఇతర ముఖ్యమైన భాగాలను పరిశీలించండి. ఏవైనా సమస్యలు ఉంటే,వాటిని యాజమాన్యంకు చెప్పి వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోండి. విద్యార్థులను అప్రమత్తంగా ఉంచడం కోసం విద్యార్థులకు బస్సు భద్రతా నియమాల గురించి అవగాహన కల్పించండి. బస్సులో ప్రవర్తన ఎలా ఉండాలో వారికి చెప్పండి.విద్యార్థులు మీ బస్సులో సురక్షితంగా ప్రయాణించేందుకు మీరు బాధ్యత వహించాలి అనే విషయం గుర్తుంచుకోండి.మొదటగా ప్రథమ చికిత్స కిట్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచండి.బస్సులో అగ్నిమాపక యంత్రం ఉందని ఉంచుకోవాలి. డ్రైవింగ్ చేసేటప్పుడు ఎటువంటి మిగతా7లో

### ఆగస్టు 4న చందూర్,

## మోస్రాకు మంత్రి సీతక్క రాక



**నిజామాబాద్ జిల్లా బ్యూరో జులై 30 (జనంసాక్షి) :** నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం లోని చందూర్, మోస్రా మండల కేంద్రాలలో వచ్చే నెల ఆగస్టు 4వ తేదీన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి దనసూరి అనసూయ (సీతక్క) విచ్చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా అయన మంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం కానున్న చందూర్, మోస్రా మండల సముదాయ భవనాలు, మోస్రాలో జనరల్ ఫంక్షన్ హాల్, చందూర్ గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవ ఏర్పాట్లపై చందూర్, మోస్రా మండలాల సంబంధిత అధికారులు, నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

## బాధిత కుటుంబాలను పరామర్శి

- కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వడి కృష్ణారావు




**మల్లాపూర్ జూలై30 (జనంసాక్షి) :**మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబీకులను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వడి కృష్ణారావు ఈరోజు పరామర్శించారు గ్రామానికి చెందిన జిన్న గుండిరం గుండ్ల రెడ్డి గౌరీశెట్టి గంగాధర్ మృతి చెందగా వారి కుటుంబసభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట సహకార సంఘం అధ్యక్షుడు తక్కల నరేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకుడు వాకిటి భూమారెడ్డి అల్లూరి మహేష్ రెడ్డి అల్లూరి శ్రీనివాస్ రెడ్డి బొల్లం రఘు బొల్లం ప్రకాష్ ఉన్నారు.

### చిన్ననాటి మిత్రుడిని

## కుటుంబానికి ఆర్థిక సహాయం



**కథలాపూర్,జులై 30( జనంసాక్షి) :** పెగ్గర్ల గ్రామానికి చెందిన కారపు చిరంజీవి కొద్దిరోజుల క్రితం అనారోగ్య కారణాలవాళ్ళ మరణించడంతో, తోటి 10వ తరగతి 1998-1999 బ్యాచ్ స్నేహితులు, స్నేహితురాళ్లు చిరంజీవి భార్య కారపు రమ్య గారికి 66000/- రూపాయల ఆర్థిక సహాయన్ని అందించడం జరిగింది అదేవిధంగా చిన్ననాటి స్నేహితుణ్ణి గుర్తుచేసుకుంటూ మునుముందు ఏ ఆపద వచ్చిన మేమంతా తోడుంటామని చెప్పడం జరిగింది బాధలో ఉన్న ఆ కుటుంబన్ని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు ఎన్.ఆర్.ఐ తేలు లక్ష్మి నర్సయ్య, డ్రా.అనిల్, ధనంజయ్, శ్రీను, ఫరూక్,మిత్రులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

### పారమిత హెరిటేజ్

## పాఠశాలలో ఘనంగా క్రీడా సాంస్కృతిక గృహాల ఆవిర్భావోత్సవ వేడుకలు

**కరీంనగర్ జిల్లా బ్యూరో, జులై 30 (జనంసాక్షి) :**స్థానిక కొత్తపల్లి మండలంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో బుధవారం రోజు క్రీడా సాంస్కృతిక గృహాల ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డైరెక్టర్ టి.యస్.వి.రమణ గారు క్రీడాజ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల క్రమశిక్షణలో భాగంగా విద్యార్థులను ఆజాద్, బోస్, ఝాన్సీ, తిలక్ అనే నాలుగు గృహాలు గా విభజించి వాటికి హౌస్ మాస్టర్, కో హౌస్ మాస్టర్, కెప్టెన్, వైస్ కెప్టెన్లను నియమించి విద్యార్థులచే ప్రమాణస్వీకారం చేయించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు హౌస్‌ల వారిగా పోటీలను నిర్వహి స్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు గృహాల వారి గా కవాతు ను నిర్వహించి, అతిథులకు గౌరవ వందనం చేశారు. హౌస్ మాస్టర్స్ గృహాల వారిగా పతాకాలను ఎగరవేసి,వారి బృందాన్ని పరిచయం చేశారు. విద్యార్థులచే నిర్వహించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా।। ఇ. ప్రసాదరావు నూతనంగా ఎన్నికైన విద్యార్థులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠ




శాల డైరెక్టర్స్ ప్రసూన, రశ్మిత, అనుకర్ రావు,రమణ, వినోద్ రావు, వి.యు.యం.ప్రసాద్, హన్మంతరావు , ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, సమన్వయకర్తలు రబీంద్ర పాత్రో, భవాని, నిఖిత, హౌస్ కన్వీనర్స్ విజయ్, యస్.రాజు, సాంస్కృతిక సమన్వయకర్త సుష్మ, హౌస్ మాస్టర్లు, హౌస్ కెప్టెన్లు. పి.ఈ.టి.లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణాను వ్యతిరేకిస్తూ పోస్టర్ ఆవిష్కరణ, అవగహన కార్యక్రమాలు

**జగిత్యాల బ్యూరో, జులై 30,(జనంసాక్షి) :** జులై 15 నుండి ఈనెల 30 వరకు ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ చేతుల మీదుగా ప్రపంచ మానవ రవాణా వ్యతిరేక దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ చేసి మానవ అక్రమ రవాణా అనేది అమానుష్యం దాన్ని అరికట్టాడంలో ప్రతి ఒక్కరూ ప్రధమ బాధ్యత తీసుకోవాలని చిన్న పిల్లల, 18 సంవత్సరాల లోపు బాల బాలికల అపహరణను వ్యతిరేకిస్తూ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సహాయ ఎన్జీవో ఆధ్వర్యంలో జగిత్యాల లో కేజీబీవీ స్కూల్ విద్యార్థుల కు అవగాహనా కల్పించి బస్సు స్టేషన్, ఆటో స్టాండ్స్ మరియు లింగంపల్లి రైల్వే స్టేషన్ లో అవగహన కార్యక్రమాలు చేయడం జరిగింది జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ డిస్టిక్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ పోలవేణి భూమేష్ , షీ టీమ్ కానిస్టేబుల్ ఆకాష్,చైల్డ్ లైన్ రజిత ,మానవ అక్రమ రవాణా నిరోధక




విభాగం టీం సీఐ శ్రీనివాస్, ఎస్సై రవీందర్ కానిస్టేబుల్ సౌజన్య షీ టీం ఆకాష్,షేక్ ఖాసీం, స్పెషల్ ఆఫీసర్ కవిత,ఎన్ జి ఓ సభ్యులు లహరి, శ్యామల పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ అకస్మాత్తు తనిఖీ


**ముస్తాబాద్ జులై 30 (జనంసాక్షి):** పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ముస్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రైమరీ స్కూల్, అంగన్వాడీ కేంద్రాలను ఆదర్శంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు,మధ్యాహ్న భోజనం వండే వంట గదులు, స్టోర్ రూమ్ లను స్వయంగా తిరిగి పరిశీలించారు.ప్రైమరీ స్కూల్ లోని విద్యార్థుల హాజరు వివరాలు స్వయంగా పరిశీలించి అటెండెన్స్ తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, పాఠశాలలో ఇంటర్నెట్ కనెక్షన్ ఏర్పాటు చేయాలని తద్వారా అన్ అకాడమీ క్లాసులు ప్రారంభించడానికి వీలుగా ఉంటుందని తెలిపారు. పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న బెంచీ లను ఇతర పాఠశాలలకు, నిరుపయోగంగా ఉంచిన కుట్టు మిషన్ లను కలెక్టరేట్ కు తరలించాలని ఆదేశించారు. పాఠశాల ఆవరణలో గల ప్లే గ్రౌండ్‌కు సిమెంట్ ఫ్లోరింగ్ చేయించాలని, విద్యార్డులు భోజనం చేయడానికి డైనింగ్ రూమ్‌లో బెంచీలు ఏర్పాటు చేయాలని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పిస్తే అవసరమైన నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. స్కూల్ డ్రైనేజీ పైప్ లైన్ మరమ్మత్తు చేయించాలని పేర్కొన్నారు. ప్రైమరీ పాఠశాలలో అంగన్వాడీ సెంటర్లలో గోడలకు వైట్ వాష్ చేయాలని కలెక్టర్ పంచాయతి సెక్రటరీని అదేవిదంగా అంగన్వాడి సెంటర్లో లైటింగ్ సరిగా లేనందున వెంటనే ట్యూబ్ లైట్లు ఏర్పాటు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. పాఠశాల ఆవరణలో గడ్డి మొక్కలు పిచ్చి మొక్కలు పెరగకుండా ఎప్పటి



కప్పుడు గ్రామ పంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయాలని , అదే విధంగా మధ్యాహ్న భోజన పథకం లో భోజనం కట్టెల పై వుండకుండా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేశామని కావున వెంటనే గ్యాస్ స్టవ్ లను ఏర్పాటు చేసుకొని బిల్లులు కలెక్టరేట్ సమర్పించాలని హెడ్ మాస్టర్ కు తెలియజేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి, అంగన్వాడి సూపర్వైజర్ అరవింద , అంగన్వాడి టీచర్లలు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు,మండల సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

## ప్రమాద రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం

**నిజామాబాద్ జిల్లా బ్యూరో జులై 30 (జనంసాక్షి) :** నిజామాబాద్ జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా మార్చడమే తమ లక్ష్యమని జిల్లా ఇన్ఫర్మాటిక్స్ అధికారి ఎస్. మధు అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మినిస్ట్రీ అఫ్ రోడ్స్ అండ్ ట్రాన్స్పోర్ట్ నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఇంటిగ్రేటెడ్ రోడ్ ఆక్సిడెంట్ డేటాబేస్ (ఐఆర్ఏడీ) గత నాలుగు సంవత్సరాలుగా పోలీస్ , రవాణా , రహదారుల విభాగాలకు ప్రమాదాలకు కారణాలని , వాటి మీద విశ్లేషణని అందిస్తుంది. ఇందులో భాగంగా తెలంగాణ లో మొదటి సారి ప్రైవేట్ హాస్పిటల్స్‌ని నిజామాబాదు జిల్లాలో అప్లికేషన్ లో ఈరోజు నమోదు చేయడం జరిగినది . దీని ద్వారా వివిధ విభాగాల వారు రోడ్డు ప్రమాదానికి సంబందించిన మెడికో లీగల్ సర్టిఫికెట్ , డిశ్చార్జ్ సమ్మరీ , పోస్టుమార్టం రిపోర్ట్స్ లు ఐఆర్ఏడీ అప్లికేషన్ ద్వారా పొందవచ్చునని తెలిపారు. తెలంగాణ లో మొదటిసారి నిజామాబాదు జిల్లా నుండి ప్రతిభ సూపర్ స్పెషలిటీ



హాస్పిటల్ , సాయి శుభ హాస్పిటల్ , అమృత ట్రూ లైఫ్ హాస్పిటల్ వారు నమోదు చేసుకున్నారు , మిగితా వాటిని కూడా తొందరలో నమోదు చేయిసామని అయన తెలిపారు. ఇట్టి అప్లికేషన్‌ని ఉపయోగించుకుని ప్రమాదాల్ని విశ్లేషిస్తున్నామని నిజామాబాదు జిల్లా ని ప్రమాద రహిత జిల్లాగా చేయడమే వారి లక్ష్యం అని తెలిపినారు.

# విజయదుర్గకు నివాళులు అర్పించిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు

● అనంతరం మెడికల్ కాలేజీకి మృతదేహం అప్పగింత

**నిజామాబాద్ జిల్లా బ్యూరో జూలై 30 (జనంసాక్షి) :** అనారోగ్యంతో మంగళవారం చనిపోయిన సిపిఎం పార్టీ నాయకులు విజయదుర్గ పార్థివ దేహానికి సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాస్కర్ తీగల సాగర్ రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రసాద్, ఎం వి రమణ, ఆర్ వెంకట్ రాములు ,రమేష్,జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, మరియు కార్యదర్శి వర్గ సభ్యులు నూర్జహాన్ వెంకటేష్ శంకర్ గౌడ్ సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, ఓమయ్య, ఎంఎల్ మాస్ లైన్ నాయకులు ప్రభాకర్, సుధాకర్, న్యూ డెమోక్రసీ శ్రీ ఆకుల పాపయ్య, మల్లికార్జున్, బిఎల్ఎఫ్ దండి వెంకట్, సబ్బని లత, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు నార రామారావు, రవీందర్. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కే నరసింహులు, సంఘాల నాయకులు విగ్నేష్, రఘురాం, అనిల్, నాగరాజ్, తిరుపతి మహిళా సంఘం నాయకులు గోదావరి, సుజాత, విజయలక్ష్మి నివాళులు అర్పించారు. అనంతరం నాగారంలోని వారి స్వగృహం నుండి ఫిఫ్త్ టౌన్ మీదుగా వర్ని చౌరస్తా, రాజారాజేంద్ర చౌరస్తా, నెహ్రూ పార్క్ మీదుగా ప్రభుత్వ మెడికల్ కాలేజీకి ప్రదర్శనగా వెళ్లి పార్థివ దేహాన్ని మెడికల్ కాలేజీ విద్యార్థుల పరిశోధన నిమిత్తం అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, సూరి, చైతన్య, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పాలనలో పేదల పదేళ్ల కల సాకారం

● జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 30 (జనంసాక్షి) :** తెలంగాణలో పదేళ్లు గా రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న పేదల కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేర్చిందని జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేళ్లుగా రేషన్ కార్డులు మంజూరు చేయక, రేషన్ కార్డులలో చేరికలకు అవకాశం కల్పించక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే ప్రజాపాలనలో పేదల రేషన్ కారుల కల నెరవేర్చడమే కాకుండా కుటుంబసభ్యుల చేరికలకు అవకాశం కల్పించిందన్నారు. సన్న బియ్యం పంపిణీ కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి ఆహారభద్రత కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున దేశంలో ఎక్కడ లేని విధంగా సన్న బియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. మంగళవారం రేషన్ కార్డుల పంపిణీకి దోమకొండకు విచ్చేసిన జిల్లా ఇంఛార్జి మంత్రి సీతక్కకు, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీలకు మహిళ లబ్ధిదారులు ఘన స్వాగతం పలికారని పదేళ్ల కల కాంగ్రెస్ సాకారం చేసిందనడానికి ఇదే నిదర్శనమన్నారు. నూతనంగా రేషన్ కార్డుల పొందిన లబ్ధిదారులకు ఆరోగ్య శ్రీ సేవలు కూడా అందుతాయని పేదల పదేళ్ల కల సాకారం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి ,మంత్రివర్గానికి,ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి, టీ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.



# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**రాయికల్ జూలై 30(జనంసాక్షి):** రాయికల్ మండల కేంద్రంలోని ప్రణతి జూనియర్ కళాశాలలో గంజాయి, మత్తు పదార్థాల పైన, బెట్టింగ్ యాప్స్, మొబైల్ పైన విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించి, ప్రతి ఒక్క విద్యార్థి కూడా డ్రగ్స్ మాయలో పడకుండా ఉండాలి. మాదక ద్రవ్యాలను ఎట్టి పరిస్థితుల్లో సేవించరాదు. బెట్టింగ్ యాప్స్ కి ప్రతి ఒక్కరు కూడా దూరంగా ఉండాలి అని మరియు మన భారతదేశం ను డ్రగ్స్ లేని సమాజంగా మనమంతా కలిసి నిర్మిద్దాం. మీ దృష్టికి మత్తు పదార్థాలను స్వీకరిస్తున్నట్టు ఎవరైనా కనిపిస్తే వెంటనే మీ పోలీస్ స్టేషన్‌కి సమాచారం ఇవ్వండి లేదంటే డయల్ తెలంగాణ పోలీస్ 112 కాల్ చేసి సమాచారాన్ని తెలపండి. అలాగే మిలటరీ జాబ్స్ కి తెలంగాణ స్టేట్ పోలీస్ జాబ్స్ కి ప్రిపేర్ అయ్యే ప్రతి ఒక్క అభ్యర్థికి కూడా మా సైనిక గ్రూప్ అండగా ఉంటుంది అని జగిత్యాల ఇంచార్జ్ వంచతి బాలరాజు తెలిపారు. ఈ సదస్సును పురస్కరించుకొని ఇటీవలే ఆర్మీ నుండి రిటైర్డ్ అయిన మాజీ సైనిక అధికారి భూపతిపూర్ గ్రామానికి చెందిన నూకల మల్లేశం గారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తిరుపతి, మాజీ సైనిక అధికారి నూకల మల్లేష్, పోలీస్ కానిస్టేబుల్ మనోజ్, శ్రీ నేతాజీ యూత్ అధ్యక్షులు అస్లాం,నరేష్, మధు, రాజేందర్, వేణుగోపాల్, కే.శేఖర్, రాజశేఖర్, వినయ్, లెక్చరర్ బృందం పాల్గొన్నారు.




# రాజన్న ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచా

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూలై 30 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీర్వాదంతో మాహబూబాబాద్ నియోజకవర్గ ప్రజల అభిమానంతో ఎమ్మెల్యేగా గెలిచానని మురళి నాయక్ తెలిపారు. శ్రీ రాజరాజేశ్వర స్వామిని బుధవారం కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే దర్శించుకున్నారు.ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు స్వస్తి వచనతో ఎమ్మెల్యేను ఆహ్వానించారు. స్వామి వారికి ప్రీతిపాత్రమైన కోడె మొక్కులను చెల్లించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కళ్యాణ మండపంలో ఆలయ అర్చకులు వేదొక్త ఆశీర్వచనం చేయగా ఆలయ పర్యవేక్షకుడు శ్రీనివాస శర్మ స్వామివారి శేష వస్త్రంతో ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే గెస్ట్ హౌస్‌లో మాట్లాడుతూ 2022 శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా టికెట్ రావాలని ఎన్నికల్లో గెలవాలని శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించి వేడుకున్నట్లు తెలిపారు. స్వామివారి ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో భాగస్వామ్యం అవుతున్నట్లు చెప్పారు. అమ్మవారు కలలో కనిపించడంతో వెంటనే దర్శనానికి వచ్చినట్లు చెప్పారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో మాట్లాడగా ఆలయ అధికారులకు చెప్పి దర్శనం ఏర్పాట్లు చేశార న్నారు.రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని,మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉండా లని వారు సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివా రిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.




## 108 అంబులెన్స్ వాహనంలో అధికారుల తనిఖీలు

**గంభీరావుపేట జూలై 30 (జనంసాక్షి):** గంభీరావుపేట మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా సేవలం దిస్తున్న 108 వాహనాన్ని ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్దన్, సూపర్వైజర్ అరుణ్ బుధవారం ఆక స్మికంగా తనిఖీ చేశారు. అంబులెన్స్‌లో గల అత్యవసర మందులు, పరికరాలు, ఆక్సిజన్, పలు రికార్డులను పరిశీలించారు.స్టాఫ్‌ను పలు విషయాలు అడిగి తెలుసుకున్న అధికారులు 108 సిబ్బంది ప్రజలకు అందిస్తున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యం అందించాలని సిబ్బందికి ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఎంటి సత్తయ్య, పైలెట్ స్వామి పాల్గొన్నారు.



## పోగొట్టుకున్న నాలుగు తులాల బంగారం నగదు సెల్ఫోన్ అందజేత

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 30 (జనంసాక్షి) :** కామారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సికింద్రాబాద్ జూబ్లీ బస్టాండ్ వెళ్తుండగా, మార్గమధ్యలో ఒక ప్రయాణికురాలు తన బ్యాగును బస్సులో మరిచిపోయింది. ఆ బ్యాగులో నాలుగు తులాల బంగారం, సెల్ ఫోన్, కొంత నగదు, మర్చిపోయారు. ఆ బ్యాగును కండక్టర్ సువర్ణ జాగ్రత్తగా కాపాడి పోగొట్టుకున్న ప్రయాణికురాలుకు బుధవారం అందజేశారు. పోయింది అనుకున్న బంగారం, డబ్బులు, ఫోన్, తిరిగి కండక్టర్ ద్వారా లభించినందుకు ఆ మహిళా ప్రయాణికురాలు సంతోషంతో కండక్టర్ సువర్ణకు మిఠాయి తినిపించారు. కండక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# సర్వేంద్రియానాం, నయనం ప్రధానం



**కరీంనగర్ జిల్లా బ్యూరో, జూలై 30 (జనంసాక్షి):** అంధత్వము నిర్మూలించే బృహత్తర కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్లబ్ సుల్తానాబాద్ గర్రెపెల్లి గ్రామములో నిర్వహించిన ఉచిత కంటి క్యాంపు ద్వారా ఎంపిక కాబడిన కంటి చూపు లోపించి బాధపడుతున్న 31 మంది బీదవారికి ఆధునిక పరికరాలు, అనుభవం ఉన్న డాక్టర్ హారిక డాక్టర్ మైమునా లు కరీంనగర్ లయన్స్ రేకుర్తి కంటి దావఖానాలో ఉచిత క్యాటరాక్ట్ సర్జరీ గావించి, ఉచిత రవాణా, మందులు, అద్దాలు , భోజన సదుపాయాలు సమకూర్చి ఆసుపత్రి వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ ఆధ్వర్యంలో బుధవారం రోజు వారిని తిరిగి వారిని వారి ఊరికి పంపించడం జరిగింది. ఇందులో లయన్స్ క్లబ్ సుల్తానాబాద్ సభ్యులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ముత్యాల మల్లేష్ యాదవ్

**సైదాపూర్ జూలై 30 (జనంసాక్షి):** మండలంలోని పెరుకపల్లి గ్రామపంచాయతీలో జక్కోజ్ సంపత్ ఈనెల 27న గుండెపోటుతో మృతిచెందగా అతనికి భార్య ఇద్దరు కూతుర్లు నిరుపేద కుటుంబానికి చెందిన వారిని తెలుసుకొని అదే గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు ముత్యాల మల్లేష్ యాదవ్ వారి కుటుంబానికి తన వంతు ఆర్థిక సాయం 5000 రూపాయలు వారి కుమార్తెలకు అందించారు అనం తరం అదే గ్రామానికి చెందిన పోతరాజు పద్మ మృతి చెందిన విష యం తెలుసుకుని వారి కుమారుడు రాజు మరియు భర్త కనకయ్య గారిని పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు వీరి వెంట కాంగ్రెస్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మిట్టపల్లి కిష్టయ్య కానుగంటి బుచ్చయ్య రాజమౌళి కిరణ్ గ్రామస్తులు పాల్గొన్నారు.



## మహానంది అవార్డు గ్రహీతులకు పాత్రికేయుల ఆత్మీయ సన్మానం



**గంభీరావుపేట జూలై 30 (జనంసాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంకు చెందిన ఇద్దరు పాత్రికేయ మిత్రులు ఇటీవల తెలుగు వెలుగు మహానంది అవార్డులను స్వీకరించిన సందర్భంగా తోటి పాత్రికేయల మిత్రులకు మండల విలేకరుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజున శాలువాతో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఇట్టి అవార్డులను వ్యవసాయ రంగంలో అధునాతన పాటిస్తూ మల్లేశం యాదవ్‌కు వడ్రంగి కళ నైపుణ్యంలో రాణించిన సంతోష్ చారి లకు ఈ అవార్డు పొందడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు తమను తోటి పాత్రికేయ మిత్రులు సన్మానించినందుకు వారు మండల పాత్రికేయ మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కథలాపూర్‌లో అరుణోదయ మండల సమైక్య సమావేశం



**కథలాపూర్,జూలై 30 (జనంసాక్షి ) :** కథలాపూర్ మండలంలోని అరుణోదయ మండల సమాఖ్య సమావేశం మరియు వివోఏల రివ్యూ సమావేశానికి అడిషనల్ డి ఆర్ డి ఓ.సునీత, డిపిఎం ఐబి అండ్ బి ఎల్ విజయభారతి,డిపిఎం ఫైనాన్స్ రమేష్. హాజరు కావడం జరిగింది సర్ఫ్ సంబంధించిన అన్ని అంశములపై చర్చించడం జరిగింది. మరియు టాస్ ఉల్లాస్ కార్యక్రమం సంబంధించి నిరీక్షణ రాశుల సర్వే చేసి ఆన్లైన్ యాప్‌లో నమోదు చేయడం జరిగింది. మరియు పది మంది నిరక్షరాశులకు ఒక వాలెంటైర్ ని ఎంపిక చేయడం జరిగింది. ఓపెన్ టెన్త్ ఇంటర్ పరీక్షలకు ఆసక్తి గల వారిని పరీక్ష ఫీజు చెల్లించుటకు సూచించడం అయినది బ్యాంకు లింకేజీ లోన్లు రికవరీ స్త్రీ నిధి వివిధ ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ఆదాయం పెంచుకొని పేదరికం నుండి బయటకు వచ్చి అభివృద్ధి చెందాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఎం నరహరి సీసీలు మండల సమైక్య అధ్యక్షులు సుమలత కార్యదర్శి లత కోశాధికారి శ్రీలత వివిధ గ్రామ సంఘాల అధ్యక్షులు వివోఏలు హాజరు కావడం జరిగింది.


## పోచారం గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు 73 రేషన్ కార్డులు పంపిణీ



**నాగిరెడ్డిపేట,జులై 30 (జనంసాక్షి):** మండలంలోని పోచారం గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా మంజూరైన 73 నూతన రేషన్ కార్డులను మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి బుధవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ఎమ్మెల్యే మదన్మోహరావు నియోజవర్గ అభివృద్ధి దేహంగా పనిచేస్తూ పేదల ప్రజల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కిరణ్ కుమార్,నర్సాగౌడ్ ఉన్నారు.

# అబద్దాల సంజయ్ బహిరంగ చర్చకు సిద్ధమా?

- **యూరియా విషయంలో ఎమ్మెల్యే సంజయ్‌కి సవాల్ విసిరిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వడి కృష్ణారావు**



**మల్లాపూర్ జూలై 30(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకుకొరత లేకుండా ఎరువులుఅందిస్తున్న విషయాన్ని జీర్ణించుకోలేని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అసత్య ఆరోపణలతో రైతాంగాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట ఫ్యాక్స్ పరిధిలోని గోదాంను సందర్శించిన సందర్భంగా జువ్వడి కృష్ణారావు మాట్లాడుతూ రైతులను జింకు రెట్టింపు ధరకు కొనుగోలు చేయిస్తూ ఒక్కో రైతుకు ఒక్కో యూరియా బస్తానే ఇస్తున్నారని ఆరోపించడాన్ని తీవ్రంగా ఖండించారు సంజయ్ కి నియోజకవర్గము మీద సరైన అవగాహన లేదని ఎన్నికై ఏడాదిన్నర పూర్తవుతున్న సమస్యల గురించి అవగాహన చేసుకునే ప్రయత్నం కూడా చేయలేదని కేవలం అసత్య ఆరోపణలు అబద్ధపు ప్రచారాలతో కాలం వెళ్ళదిస్తున్నాడని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నియోజకవర్గంలో రైతులకు ఏమాత్రం కొరత లేకుండా అవసరమైన వారికి అవసరమైనన్ని యూరియా బస్తాలు అందిస్తున్నామని అన్నారు ఏ ఒక్క రైతుతో కూడా రెట్టింపు ధరకు జింకు కొనుగోలు చేసినట్టు రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయనట్లు నిరూపించగలవా సంజయ్ అని నిలదీశారు ఆగస్టు 2న కోరుట్ల మండలంలోని ఐలాపూర్ రైతు వేదిక వద్ద ప్రజలు రైతులతో బహిరంగ చర్చకు రావాలని జువ్వాడి కృష్ణారావు సవాల్ విసిరారు లేదంటే కోరుట్ల నియోజకవర్గంలో ఎక్కడైనా ఎమ్మెల్యే సంజయ్‌ని తేదీ సమయం నిర్ణయించాల్సిందిగా ఆ సమయానికి తాను బహిరంగ చర్చకు వస్తానని జువ్వాడి కృష్ణారావు అన్నారు ఈ కార్యక్రమంలో జువ్వడి కృష్ణారావు వెంట ముత్యంపేట సింగిల్ విండో చైర్మన్ తక్కల నరేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకుడు వాకిటీ భూమారెడ్డి బొల్లం ప్రకాష్ బొల్లం రఘు అల్లూరి మహేష్ అల్లూరి శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

## పారిశుద్ధ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి టియుసిఐ రాష్ట్ర నాయకులు రమేష్

- **కామారెడ్డి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా**





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 30 (జనంసాక్షి) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో కార్మిక వర్గానికి కనీస వేతనం 26,000 ఇవ్వాలని, కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, పెన్షన్ 9000 రూపాయలు ఇవ్వాలని, 12 గంటలుపని వ్యతిరేకించాలని, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, గ్రామపంచాయతీ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం ప్రభుత్వమే కల్పించాలని, డిమాండ్ చేస్తూ టియుసిఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా, బుధవారం కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టి యు సి ఐ నిజాంబాద్ రూరల్ కామారెడ్డి సముక్త జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ దశాబ్దాలుగా కనీస వేతనాలు లేకుండా అత్యధిక పని గంటలకు కార్మికులు శ్రమదోపిడికి గురవుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నాడు కార్మికుల సంక్షేమ బోర్డు చేస్తానని హామీ ఇచ్చిందని హామీ దృష్ట్యా కార్మికుల అందరిని రెగ్యులర్ చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు పని భద్రతతో కూడిన సమగ్ర చట్టం ఈ ఎస్ ఐ, పి ఎఫ్, హెల్త్ స్కీములు ప్రమాద బీమా లాంటి న్యాయ హక్కులు కూడా వారికి లేవని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో కార్మికులందరూ సంఘటితమై ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఏ ప్రకాష్, జిల్లా సహాయ కార్యదర్శి అనీష్, జిల్లా నాయకులు, రాజు, గోపాల్ గ్రామపంచాయతీ వర్కర్స్ పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్‌పై కేంద్రంపై ఒత్తిడి తీసుకురండి ఏళ్ల బాల్ రెడ్డి



**ముస్తాబాద్ జులై 30( జనంసాక్షి):** బీసీ రిజర్వేషన్ అమలకు ప్రధానమంత్రిపై ఒత్తిడి తేవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి కేంద్రసాయ మంత్రి బండి సంజయ్ ని కోరారు, బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో బాల్ రెడ్డి మాట్లా డుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌కు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుంటే తమ పార్టీకి ఎక్కడ పేరు వస్తుందో అని భాజపా విమర్శిస్తున్నారు, తొమ్మిదవ షెడ్యూల్లో చర్చల్సిన బాధ్యత అని లేకుంటే తప్పనిసరి పరిస్థితు ల్లో వెళ్లవలసి వస్తుందని అందుకు భాజాపా యే కారణం అవుతుందన్నారు, షెడ్యూల్లో చెర్చితే చట్టబద్ధం వస్తుందని వివరించారు , ఈ బిల్లును శాసన సభ మండలలో ఆమోదం తెలిపి గవర్నర్ పరిశీలించి నివేదికను రాష్ట్రపతి పంపించారని మూడు నెలలు అవుతున్న నిర్ణయం ప్రకటించలేదన్నారు ఏ బిల్లు అయినా మూడు నెలలు తీసుకోకపోతే అమలు చేసినట్టేనని సుప్రీం కోర్టు తీర్పు ఇస్తుందన్నారు , కాంగ్రెస్ ప్రభుత్వం చేసున్నటువంటి అభివృద్ధి పథకాలను చూసి ఊరు లేక తోట ఆగయ్య లేనిపోని ఆరోపణ చేస్తూ కేటీఆర్ దగ్గర మీ కుటుంబానికి ఇలాంటి ఆరోపణ చేస్తున్నారు, పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని మీ ప్రభుత్వం, కేకే మహేందర్ రెడ్డి పై ఒక్క యూట్యూబ్ ఛానల్ నిర్వాకులు లేనిపోని ఆరోప ణలు చేస్తూ నరు అది జిల్లా ప్రజలు గమనిస్తున్నారు, కేక మహేందర్ రెడ్డి ఇలాంటి పదవులు లేకుండా ప్రజల కోసం పనిచేస్తున్నాడు అలాంటి నాయ కున్ని పట్టుకొని యూట్యూబ్ ఛానల్ ద్వారా విమర్శించడం సరైనది కాదని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు, కాంగ్రెస్ పార్టీ మండలంలో 22 గ్రామాలలో సర్పంచులు కాంగ్రెస్ జెండా ఎగరవేయడం జరుగుతుంద న్నారు ఎంపిటిసి , జడ్పిటిసి కాంగ్రెస్ అభ్యర్థుల గెలిపించుకుంటామని అన్నారు, అభివృద్ధిని చూసి ప్రజలే కాంగ్రెస్ అభ్యర్థులకే ఓటు వేయడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో. పోతుగల్ మార్కెట్ చైర్మన్ తలారి రాణి నర్సింలు, కొండం రాజి రెడ్డి, వైస్ చైర్మన్ రామ్ రెడ్డి , మాజీ ఎంపిటిసిలు గజ్జెల రాజు, గుండెలి శ్రీనివాస్, దుబ్బాక రాజు, రాగం కొమురయ్య, ముద్దం రాజు, రామచంద్ర రెడ్డి, రంజాన్ నరేష్, మీరుదొడ్డి భాను, బాల్రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు పాల్గొన్నారు.

# హైకోర్టు తీర్పుపై హర్షం

- 20 సంవత్సరాల కళ నెరవేరిన వేల హర్షం వ్యక్తం చేసిన టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతల లింగం



డీఎస్సీ 2003 ద్వారా నియమించబడిన ఉపాధ్యాయులకు హైకోర్టు తీర్పు వల్ల పాత పెన్షన్ విధానం కావడంతో 20 సంవత్సరాల కల నెరవేరిన వేళ హర్షం వ్యక్తం చేసిన టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతలలింగం.కామారెడ్డి జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులు ఓ యం.ఎన్ వో. 57/04/2019, పి.పి.డబ్ల్యు. బి 2020 ఫిబ్రవరి 17 హైకోర్టు ఉత్తర్వులు డబ్ల్యూ పి నెంబర్. 22559,15644 మరియు 11398/2023, 2025 మార్చి 19, ప్రకటించిన విధంగా స్థానిక వశిష్ట డిగ్రీ కాలేజీలో నిర్వహించిన టిపిటిఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశంలో అధ్యక్షులు చింతల లింగం మాట్లాడుతూ ఏపీ సంయుక్త రాష్ట్రంలో డి ఎస్ సి 2003 ద్వారా 2004 సెప్టెంబర్ 1కు ముందు నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ, వారు పరీక్షలు ఉత్తీర్ణులై 2004 సెప్టెంబర్ 1 తర్వాత ఉపాధ్యాయులుగా నియమితులయ్యారని ఇది చట్టపరమైన మరియు సాంకేతిక కారణాల వల్ల జరిగిందని,.ప్రస్తుతం తెలంగాణలో పనిచేస్తున్న డి.ఎస్.సి 2003 ఉపాధ్యాయులు 2004 సెప్టెంబర్ 1 తర్వాత నియమితులయ్యారని,పేర్కొంటూ, నూతన పెన్షన్ విధానం ఎన్.పి.ఎస్ కింద కొనసాగుతున్నారని.కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం మరియు తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం, 2004 సెప్టెంబర్ 1కు ముందు నోటిఫై అయిన మరియు అనంతరం నియమితులైన వారందరికీ పాత పెన్షన్ విధానం వర్తింప చేస్తూ హైకోర్టు తీర్పు ఇవ్వడం హర్షనీయం కాబట్టి, డీఎస్సీ 2003 ద్వారా ఎంపికై 2004 సెప్టెంబర్ 1 తర్వాత నియమితులైన ఉపాధ్యాయులందరికీ హైకోర్టు తీర్పు ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని తక్షణమే వర్తింపజేయాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతల లింగం కోరారు.

# ఉద్యోగ విరమణ సహజం



**పిట్లం,జూలై30,(జనంసాక్షి) :** ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజం అని పిఆర్టీయూ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు కుషాల్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషల్ టీచర్ గా ఉద్యోగం సాధించి 1985సంవత్సరంలో అంచలంచెలుగా ఎదుగుతూ 40సంవత్సరాల ఉద్యోగ జీవితం పూర్తి చేసుకొని బుధవారం ఉద్యోగ విరమణ పొందిన ఎన్.శంకర్ ప్రధానోపాధ్యాయుడు వృత్తిలో చేసిన సేవలే చిరకాలం గుర్తుండిపోతాయని అన్నారు.అనంతరం మండల పిఆర్టియు శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ పిట్లం శాఖ అధ్యక్షుడు బన్సీలాల్,ప్రధాన కార్యదర్శి నారాయణ మండల విద్యాశాఖ అధికారి దేవిసింగ్, మండల నోడల్ అధికారి రమణారావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, మాణిక్ రావు,రవీందర్ జెట్టి,రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిష్టయ్య, బుజ్జయ్య,నగేష్, ప్రమోద్ కుమార్,మండల కార్యవర్గ సభ్యులు,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బంధు మిత్రులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అథ్లెటిక్స్‌కు అల్లీపూర్ విద్యార్థిని ఎంపిక!



**రాయికల్ జూలై 30 (జనంసాక్షి):** ఇటీవల మెట్‌పల్లిలో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అల్లీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థిని టి. అనూష ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించింది. షాట్‌పుట్ విభాగంలో అండర్-16 కేటగిరీలో అనూష ఈ ప్రతిభ కనబర్చింది.ఆగస్టు 3, 4 తేదీల్లో హన్మకొండలో జరగనున్న రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఆమె ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్, పి.డి. కృష్ణప్రసాద్ తెలిపారు. అనూషను ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తోటి విద్యార్థులు అభినందించారు. రాష్ట్ర స్థాయిలో మెరుగైన ప్రతిభ కనబర్చాలని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ ప్రారంభం

# కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం



**కరీంనగర్ జిల్లా బ్యూరో, జులై 30 (జనంసాక్షి) :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బుధవారం రోజు వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ ప్రారంభమైంది. ఈ విషయాన్ని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి సంవత్సరం శిక్షణలో భాగంగా అధికారులందరికీ ఈ ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహిస్తారని సీపీ గౌష్ ఆలం పేర్కొన్నారు. రెండు రోజుల పాటు ఈ ప్రాక్టీస్ కొనసాగుతుందని తెలిపారు. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎలగందల్ ఫైరింగ్ రేంజ్‌లో ఈ ప్రాక్టీస్ జరుగుతోందన్నారు. ఈ ఫైరింగ్‌లో 0.9 ఎం ఎం పిస్టల్, ఎకె-47 రైఫిల్ , ఇతర ఫైర్ ఆర్మ్స్‌తో ప్రాక్టీస్ చేశారని పోలీస్ కమిషనర్ వెల్లడించారు. కమిషనరేట్ పరిధిలోని అధికారులందరూ ఈ శిక్షణలో పాల్గొని ఫైరింగ్ ప్రాక్టీస్ చేసారని ఆయన తెలిపారు.

# రేషన్ కార్డు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుంది

- అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు
- వేములవాడ విప్ , ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**జగిత్యాల బ్యూరో, జులై 30,(జనంసాక్షి) :** బుధవారం రోజున వేములవాడ నియోజకవర్గంలోని మేడిపల్లి మండలంలోని పియన్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో నూతనంగా మంజూరైన 480 కొత్త తెల్ల రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తో కలిసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమ కోసం పాటు పడుతుందని, వారి అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. రేషన్ కార్డు అనేది నిరంతర ప్రక్రియ అని వాటిలో మార్పులు చేర్పులు చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. తెల్ల రేషన్ కార్డు ద్వారా మనిషికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందజేస్తున్నదని సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు మహాలక్ష్మి పథకం అందించి ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించి, మహిళలను కోటీశ్వరులు చేయాలన్న ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఎన్నో కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేస్తున్నదని వీటన్నిటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం కొత్త కార్డు రాని వారు ఇబ్బందులు పడాల్సిన పని లేదని, రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. ప్రతి పేదవాడికి రేషన్ కార్డు ఒక ఆత్మగౌరవమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి పేదవాడి అవసరాన్ని గుర్తించిందని తెలిపారు. ఇందులో భాగంగా దరఖాస్తు చేసుకున్న వారందరికీ రేషన్ కార్డు అందిస్తోందని అన్నారు. ఈ కార్డు పంపిణీ ప్రక్రియ నిరంతరమని, ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, నియోజకవర్గంలో తొలి విడతగా 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు. రానున్న కాలంలో ప్రతి అర్హునికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని అన్నారు. రేషన్ కార్డుల్లో పేర్లు లేకపోవడం వల్ల మహిళలే ఎక్కువగా ఇబ్బంది పడ్డారని, మహిళల పేరు నమోదు అవ్వడమే కాకుండా, కుటుంబ రేషన్ కార్డులో యజమానిగా ఉండడం మంచి విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి, సివిల్ సప్లై అధికారి జితేందర్ రెడ్డి, సంబంధిత అధికారులు, ఎంపిడిఓ, పాల్గొన్నారు.




# రైతుల సంక్షేమానికి పాటుపడతాం



**మంథని, జులై 30, (జనంసాక్షి) :** మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ సభ్యులు తమ పదవీ బాధ్యతలు బుధవారం అధికారికంగా స్వీకరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, వైస్ చైర్మన్ ముసకుల ప్రశాంత్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు తమ బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న మాట్లాడుతూ.. మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకుంటామని అన్నారు. ఈ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం, రైతులకు ఎల్లవేళలా మేమందరం అందుబాటులో ఉంటామని స్పష్టం చేశారు.

# నిరుపేద మహిళలకు ఆర్థిక సహాయం

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**ముస్తాబాద్ జులై 30 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండలం ఆవునూర్ గ్రామానికి చెందిన తస్లీమా అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందుల వల్ల పిల్లలను పోషించడం ఇబ్బందిగా ఉందని, తంగళ్ళపల్లి మండలం చిన్నలింగాపూర్ గ్రామానికి చెందిన అనంత లక్ష్మి అనే మహిళ కంటి సమస్యలతో బాధపడుతూ, పిల్లల పోషణ, తదితర ఇబ్బందులు ఉన్నాయ ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను కలిసి తమకు సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. మానవతా హృదయంతో స్పందించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముస్తాబాద్ మండలం ఆవునూర్ గ్రామానికి చెందిన తస్లీమా కు 20 వేల రూపాయలు, ఇల్లంతకుంట మండలం చిన్నలింగాపూర్ గ్రామానికి చెందిన అనంతలక్ష్మి కి 10 వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అందజేశారు.

### కథలాపూర్ కస్తూర్బా గాంధీ బాలిక

# విద్యాలయంలో ఇంటర్ స్పాట్ అడ్మిషన్స్

**కథలాపూర్,జులై 30( జనంసాక్షి ) :** కథలాపూర్ మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్ స్పాట్ అడ్మిషన్స్ భర్తీ కోసం దరఖాస్తు స్వీకరించడం జరుగుతుందని స్పెషల్ ఆఫీసర్ లావణ్య తెలిపారు ఈ సందర్భంగా 2025- 2026 విద్య సంవత్సరానికి గాను ఈనెల 31 తేదీ గురువారం రోజున గ్రూపులో 7893315439 సంప్రదించాలని స్పెషల్ ఆఫీసర్ తెలియజేయడం జరిగింది.

### ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష

# సమావేశంలో పాల్గొన్న శ్రీను బాబు



**మంథని, జులై 30, (జనంసాక్షి) :** పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఏఐసిసి సెక్రటరీ విశ్వనాథన్ ఆధ్వర్యంలో హైదరాబాదులో బుధవారం రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాల వారీగా కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశాలు నిర్వహించబడ్డాయి. ఈ సమావేశాల్లో పార్టీ సంఘటన, రాబోయే ఎన్నికల ప్రణాళికలు, ప్రభుత్వ సామినేటెడ్ పదవుల భర్తీపై చర్చ జరిగింది. ఇందులో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష సమావేశంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, టిపిసిసి ఉపాధ్యక్షులు వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ చిట్ల సత్యనారాయణ తో కలిసి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ దుద్దిళ్ల శ్రీను బాబు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుంచి టిఆర్ఎస్‌లోకి చేరిక




**సదా శివనగర్ జూలై 30 (జనంసాక్షి) :**కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం మలుపేట గ్రామానికి చెందిన మాజీ సొసైటీ డైరెక్టర్ మాజీ గ్రామ రైతుబంధు అధ్యక్షుడు ఆకారం హనుమాన్లు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి టిఆర్ఎస్ చేరారు బుధవారం ఉమ్మడి సదాశివ నగర్ మండలం మాజీ జెడ్పీటిసి పడిగల రాజేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ నుంచి టిఆర్ఎస్ పార్టీలో చేరారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో రైతులకు 24 గంటల విద్యుత్తు రైతుబంధు రైతు బీమా లాంటి పథకాలు అమలు చేశారని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం సరిగా అమలు చేయడం లేదని ఆయన ఆరోపించారు. గతంలో పేదలకు సర్కార్ దావఖానాలు ఉచిత ప్రసూతి చేసి కెసిఆర్ కిట్టు అందజేసి సర్కారు వాహనంలో ఇంటి వద్ద దించేవారని అటువంటి సౌకర్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది అన్నారు. కేసీఆర్ చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలే ప్రజలకు శ్రీరామరక్షని అందుకే మళ్ళీ టిఆర్ఎస్లోకి చేరుతున్నానన్నారు.గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గోవర్ధన్ పాల్గొన్నారు.

### పోగొట్టుకున్న నాలుగు తులాల

## బంగారం నగదు సెల్ఫోన్ అందజేత



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 30 (జనంసాక్షి) :** కామారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సికింద్రాబాద్ జూబ్లీ బస్టాండ్ వెళ్తుండగా, మార్గమధ్యలో ఒక ప్రయాణికురాలు తన బ్యాగును బస్సులో మరిచిపోయింది. ఆ బ్యాగులో నాలుగు తులాల బంగారం, సెల్ ఫోన్, కొంత నగదు, మర్చిపోయారు. ఆ బ్యాగును కండక్టర్ సువర్ణ జాగ్రత్తగా కాపాడి పోగొట్టుకున్న ప్రయాణికురాలుకు బుధవారం అందజేశారు. పోయింది అనుకున్న బంగారం, డబ్బులు, ఫోన్, తిరిగి కండక్టర్ ద్వారా లభించినందుకు ఆ మహిళా ప్రయాణికురాలు సంతోషంతో కండక్టర్ సువర్ణకు మిఠాయి తినిపించారు. కండక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## గురుకుల పాఠశాలను తనిఖీ

- ఎస్సీ సెల్ చైర్మన్
- విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి అరవింద్



**పెద్ద కొడప్గల్ జులై 30 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలను బుధవారం కాంగ్రెస్ పార్టీ జుక్కల్ నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ సౌధాగర్ అరవింద్ సందర్శించారు. డైనింగ్ హాల్‌లో వంటకు ఉపయోగించే సరుకులను, కాయగూరలను పరిశీలించి, శుభ్రతను పాటించాలని సూచించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాధవరావు, నర్సింగ్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

### కోడూరు ఆంజనేయస్వామి

## దేవాలయ జీర్ణోద్ధరణకై చేయూత



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 30 (జనంసాక్షి) :** కామారెడ్డి పట్టణంలో 1000 సంవత్సరాల పురాతన కోడూరు ఆంజనేయస్వామి క్షేత్రము ఆంజనేయ స్వామి బాల్యము నుండి విజయోత్సవము వరకు శిల్పకళా చిత్రరూపాలతో మరొక రెండు నెలల్లోపూర్తి అయి హనుమంతుడు కొలువు తీరబోతున్నాడు. ఆస్తికులైన భక్తులందరూ దేవాలయ జీర్ణోదరణలో చేయూతనందించి,ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ప్రముఖ వేద పండితులు బ్రహ్మశ్రీ గంగవరం ఆంజనేయ శర్మ బుధవారం ఒక ప్రకటనలో కోరారు.


## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం




**కమ్మర్పల్లి30జులై(జనంసాక్షి) :** లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ అన్నబంధు బాబూరావు జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం రోజున కమ్మరపల్లి బస్టాండ్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని లయన్స్ క్లబ్ అధ్యక్షులు లుక్కా గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ అన్న బందు బాబురావు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ వారు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదల కోసం ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేసేవారు,వారి స్ఫూర్తితో లయన్స్ క్లబ్ కమ్మర్పల్లి ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు బాధ్యతతో నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పాలేపు నర్సయ్య, బద్దం రాజశేఖర్,సుంకరి విజయ్,పడిగేల ప్రవీణ్,నోముల నరేందర్, పాల్గొన్నారు.

## మాజీ మార్కెట్ చైర్మన్ సత్యనారాయణరావు నీవు మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకో

- లేకుంటే పర్యవసానం తప్పదు
- జమ్మికుంట మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు



**జమ్మికుంట, జులై 30 (జనంసాక్షి):** జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం గ్రామంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బ్లాక్‌బి అధ్యక్షులు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాట్లాడుతూ జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ సత్యనారాయణ రావు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబుని ఉద్దేశించి మాట్లాడిన మాటలు, చేసిన వాక్యలు తప్పు అని అవి తక్షణమే ఉపసంహరించుకోవాలని లేకుంటే దీని ఫలితం అనుభవిస్తావని జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పక్షాన హెచ్చరిస్తున్నామన్నారు.సత్యనారాయణ రావు నీవు ఒక సీనియర్ రాజకీయ నాయకుడు అయి ఉండి ప్రణవ్ బాబుని పప్పుచారు తినే వ్యక్తి అని సంబోధించి అవమానించే విధంగా మాట్లాడటం తప్పు అని అన్నారు.హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రణవ్ బాబు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను ప్రభుత్వం ఇస్తున్న పథకాలను ప్రజల వద్దకు చేరే విధంగా శాయశక్తుల కృషి చేస్తున్నారన్నారు. నిరంతరం హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల కొరకు పాటుపడే ప్రణవ్ బాబుని అసభ్యంగా అవమానించే విధంగా మాట్లాడడం వలన హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మనోభావాలు దెబ్బ తిన్నాయని, అందుకు మీరు చేసిన వాక్యలు ఉపసవరించుకోవాలని జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ శ్రేణులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గూడేపు సారంగపాణి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్, టీపీసీసీ ప్రచార సభ్యులు సాయిని రవి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ సలీం,జమ్మికుంట మాజీ వార్డ్ మెంబర్ చంద్రగిరి శ్రీనివాస్, జమ్మికుంట మండలం మహిళా అధ్యక్షురాలు తోట సప్న , మార్కెట్ డైరెక్టర్ సదానందం, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మహేష్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాకేష్,అయోధ్య గౌడ్, పొనగంటి రవీందర్, బుర్ర కుమార్ గౌడ్, దొగ్గల భాస్కర్ , కొండు బిక్షపతి, మహ్మద్ కలీం, పొనగంటి విష్ణువర్ధన్, ఉడుగుల మల్లయ్య, పాతకాల అనిల్,యట్ల అశోక్,, రోమల రాజకుమార్, మ్యాకమల అశోక్, పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో రైతులకు అండగా నిలుస్తా

- కమాన్ పూర్ ఎంఎంసి చైర్మన్ వైనాల రాజు



**మంథని, జూలై 30,(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని రైతాంగ సమస్యలు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో తీరుస్తానని కమాన్ పూర్ ఏఎంఅసి చైర్మన్ వైనాల రాజు అన్నారు. బుధవారం కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం చైర్మన్‌గా వైనాల రాజు, వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, డైరెక్టర్లు గుమ్మడి వెంకన్న, అబ్దుల్ రఫిక్, దాసరి గట్టయ్య, ప్రవీణ్ కుమార్, పుల్లెల సతీష్, ఆరెల్లి శ్రీనివాస్ ముసుకుల నరేందర్ రెడ్డి, జాగిరి సమ్మయ్య, సిద్ధ మురళీకృష్ణ, బుచ్చారావు, గుండా భాస్కర్, సురభి జగన్ మోహన్ రావు, ఇనగంటి భాస్కరరావు మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. దీనికిగాను ఏఎంసీ పరిధిలోని కమాన్ పూర్, రామగిరి, ముత్తారం ,మండలాల నుండి ఎంపికైన డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైనాల రాజు మాట్లాడుతూ.మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో రైతాంగానికి సాగునీటి సమస్య లేకుండా చూస్తానని అన్నారు. రైతులకు అందుబాటులో ఎరువులు అందేలా చూస్తానని అన్నారు. అలాగే రైతుల వార్డులు సకాలంలో కొనుగోలు చేసేలా చేస్తానని అన్నారు. అలాగే మార్కెట్ కమిటీకి కార్యాలయంతో పాటు వ్యవసాయ గిడ్డంగి ఏర్పాటు అయ్యేలా చూస్తామని అన్నారు.

## టీజీవీపీ 13 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు




**నిజామాబాద్ జిల్లా బ్యూరో జులై 30 (జనంసాక్షి) :** తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజీవీపీ) నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విద్యార్థి పరిషత్ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించి విద్యార్థులతో జెండావిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బొబ్బిలి కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ తెలంగాణ విద్యార్థి పరిషత్ 2012 జూలై 30న ఉద్యమాల అడ్డ ఉస్మానియా యూనివర్సిటీలో ఏర్పాటు చేయడం జరిగింది తెలంగాణ విద్యార్థుల ఆశయాలను నిలబెట్టిందని, ఆంధ్ర పాలకుల మెడలు వంచి నీళ్ళు నిధులు నియామకాలు తెలంగాణ కోసం ఏర్పాటు చేయాలని ప్రత్యేకత తెలంగాణ అభివృద్ధి దేయంగా నాలుగు కోట్ల మంది ఆశయాలకు ఆసరాగా తెలంగాణ విద్యార్థి పరిషత్ భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుంది నాటినుండి నేటి వరకు విద్యార్థుల సమస్యలపై తిరుగులేని పోరాటం చేస్తుందన్నారు తెలంగాణ విద్యార్థి పరిషత్ నాటి నుంచి నేటి వరకు ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా పనిచేసిన దాఖలాలు లేవన్నారు. టీజీవీపీ ద్వారా పోరాడిన ప్రతి విద్యార్థి సమస్య ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ జాప్యం, కాలేజీల్లో అవకతవకలు, నకిలీ కాలేజీలు, నిరుద్యోగ సమస్యలు ఇవన్నింటిపై టీజీవీపీ గళం విప్పి, కార్యాచరణ చేపట్టిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. టీజీవీపీ ద్వారా పోరాడిన ప్రతి విద్యార్థి సమస్య ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ జాప్యం, కాలేజీల్లో అవకతవకలు, నకిలీ కాలేజీలు, నిరుద్యోగ సమస్యలు ఇవన్నింటిపై టీజీవీపీ గళం విప్పి, కార్యాచరణ చేపట్టిన సందర్భాలు ఎన్నో ఉన్నాయ్ అన్నారు టీజీవీపీ అనునిత్యం విద్యార్థుల కోసం పోరాటం చేస్తూనే ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ డివిజన్ అధ్యక్షుడు నగేష్ జిల్లా కార్యదర్శి వినయ్ కార్యకర్తలకు సుజిత్, నిఖిల్, అఖిల్, ధర్మేందర్, మహేష్, సిద్ధూ, సర్వేష్ పాల్గొన్నారు.

## యూరియా, కంప్లెక్స్ఎరువుల తనిఖీలు



**మేడిపల్లి, జులై 30(జనంసాక్షి):** ప్రాథమిక వ్యవసాయ సమితి సంఘం మేడిపల్లి, వల్లంపల్లిలలో ఎరువుల నిల్వలను జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ తనిఖీ చేశారు.జిల్లా కలెక్టర్ గారి ఆదేశాను సారం ఎరువులు ఎకరానికి ఒక బస్తా యూరియా మాత్రమే ఇవ్వవలేనని మిషన్ ద్వారా మాత్రమే యూరియా అమ్మకాలు జరుపలని,, రైతులకు నానో యూరియా,నానో డిఏపి వాడే విధానం గురించి అవగాహన కల్పించాలని, యూరియా అధికంగా వాడటం వల్ల భూమి కలుసితం అవుతుందని తద్వారా పంటలు పండే అవకాశం ఉండదని వివరించారు. ఈ కార్యక్రమములో మండల వ్యవసాయ అధికారి షాహిద్ అలీ గారు,చైర్మెన్ రవీందర్ రావు గారు ,సిఈఓ తొర్తి గోపి సేల్స్ మేన్స్,రైతులు పాల్గొన్నారు.

# తీవ్ర రూపం దాల్చిన మౌలిక సదుపాయాల సమస్యలు

## - సీపీఐ నేత రాములు ఆగ్రహం



**వేములవాడ, జులై 30 (జనంసాక్షి):** వేములవాడలో మౌలిక సదుపాయాల సమస్యలు తీవ్రంగా మారుతున్నాయని సీపీఐ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కదారి రాములు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికంగా మురుగు కాలువలు చెత్తతో నిండిపోయి, మురికినీరు ఎక్కడపడితే అక్కడ నిలిచిపోతూ దుర్గంధం రేపుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దీని వల్ల దోమలు పెరిగి ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని విమర్శించారు. మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి దోమల మందు పిచకారి చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కూలిపోయిన మురుగునీటి కాలువలను పునర్నిర్మించాలని, అవసరమైన చోట్ల కొత్త డ్రైనేజీలు నిర్మించాలని సూచించారు. వేములవాడ 1వ, 2వ బైపాస్ లలో ఆర్ అండ్ బి శాఖ డివైడర్లు నిర్మించకపోవడం వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడకు రోజూ వేలాది భక్తులు వస్తున్నారు కానీ రవాణా సదుపాయాలు చాలా దిగజారిన స్థితిలో ఉన్నాయి అని మోరీలపై బిల్లలు నిర్మించి ప్రమాదాలను నివారించాలి అని రాములు డిమాండ్ చేశారు. ప్రజల భద్రత దృష్ట్యా డ్రైనేజీలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రమాదకరమైన ప్రాంతాల్లో తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా, జనాభా పెరుగుతున్న నేపథ్యంలో మున్సిపాలిటీలో కొత్త సిబ్బందిని నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. వార్డుల్లో రోడ్ల నిర్మాణం చేపట్టి, రోడ్లపై నీరు నిలవకుండా మురుగు నీరు వేగంగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ సీపీఐ కార్యదర్శి ఎల్ల దేవరాజు, రావు హనుమంతు, కుమ్మరి ప్రశాంత్, శ్రావనపెల్లి మల్లేశం, జబ్బుల దేవయ్య, పెంబర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్లు చిన్నతప్పు చేసినా పాఠశాల యాజమాన్యానిదే బాధ్యత..

ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా ఉండండి.సమయపాలన పాటిస్తూ సమయానికి బస్సును నడపడానికి ప్రయత్నించండి. విద్యార్థులతో ఓపిక, సహనంగా ఉంటూ మంచి ప్రవర్తనతో ఉండండి.పిల్లలకు ఏదైనా సమస్య తలెత్తితే, దానిని పరిష్కరించడానికి, యాజమాన్యం, తల్లితండ్రుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం ప్రయత్నించండి.మీకు అవసరమైనప్పుడు తగినంత విశ్రాంతి తీసుకోండి.బస్సులో భద్రత యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు ఎప్పటికప్పుడు గుర్తు చేయండి, అవగాహన కల్పించండి. ఈ సూచనలను అనుసరించడం ద్వారా,మీరు పాఠశాల బస్సును సురక్షితంగా నడపగలరు మరియు విద్యార్థుల రక్షణ, భద్రత సురక్షితంగా ఉంటుంది.స్కూల్ బస్సు డ్రైవర్లు మద్యం మత్తులో స్కూల్ బస్సులు నడిపినట్లు గుర్తిస్తే అలాంటి వారిపై ఎట్టి పరిస్థితుల ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని, ఏదైనా ప్రమాదం జరిగితే స్కూల్ యాజమాన్యం పైన కేసు నమోదు చేస్తామని తెలిపారు.రోడ్డు ప్రమాదానికి కారణమైన వ్యక్తులపై నమోదుచేయు కేసులు..శిక్షలు అతివేగంగా అజాగ్రత్తగా వాహనాన్ని నడిపి ప్రమాదానికి గురి చేయడం వలన మరణం సంభవిస్తే - 106(1) బీఎన్ఎస్ (304(ఏ) ఐపీసీ,సిగ్నల్ జంప్ చేసిన సందర్భం, రాంగ్‌రూట్‌లో వెళ్ళిన సందర్భంలో మరణం సంభవిస్తే,బలమైన సందర్భంలో-105 బీఎన్ఎస్ (304(11) ఐపీసీ, అతివేగంగా అజాగ్రత్తగా వాహనాలు నడిపి ఒక వ్యక్తికి - సాధారణ గాయాలు అయిన సందర్భంలో - 125(ఏ) బీఎన్ఎస్ 337 ఐపీసీ,బలమైన గాయాలు అయిన సందర్భంలో-125(ఏ) బీఎన్ఎస్ , పట్టణ ప్రాంతంలో, రద్దీ ప్రదేశాలలో, సాధారణ సమయంలో అతివేగంగా అజాగ్రత్తగా వాహనాలు నడిపినచో సాధారణ గాయాలు అయిన సందర్భంలో -125 బీఎన్ఎస్ 336,బలమైన గాయాలు అయిన సందర్భంలో-281 బీఎన్ఎస్ 279 ఐపీసీ,మైనర్‌కి వాహనం ఇచ్చి ప్రమాదానికి గురి చేసినట్లయితే-180ఎంవీ యాక్ట్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపినట్లయితే-3 ఆర్/డబ్ల్యు 181ఎంవీ యాక్ట్,మద్యం తాగి వాహనం నడినట్లయితే-185 ఎంవీ యాక్ట్,ఇన్సూరెన్స్ లేకుండా వాహనం నడిపినట్లు అయితే-196 ఎంవీ యాక్ట్, ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి గోదావరిఖని టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాదరావు, మంథని సీఐ రాజు, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు,అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ మధు, గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐలు రమేష్, భూమేష్, అనూష, ఎన్‌టిపిసి ఎస్ఐ ఉదయ్‌కిరణ్,రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, అంతర్గా ఎస్ఐ వెంకటేష్, కమాన్‌పూర్ ఎస్ఐ ప్రసాద్, రామగిరి ఎస్ఐ శ్రీనివాస్, మంథని ఎస్ఐ రమేష్ ముత్తారం ఎస్ఐ నరేష్, స్కూల్స్, కళాశాల ప్రిన్సిపల్స్, డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఎత్తిపోతల పథకం ప్రారంభానికి ఏర్పాట్లు..

## - రామగుండం ఎంఎస్ రాజ్‌ఠాకూర్..కలెక్టర్ శ్రీహర్ష.. - 3న పెద్దపల్లి జిల్లాలో నీటిపారుదలశాఖ మంత్రి పర్యటనకు అవకాశం..

రామగుండం, జనంసాక్షి: అంతర్గాం మండలం ముర్మురులో ఆయకట్టు స్థిరీకరణ కోసం నిర్మించిన రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభానికి అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.బుధవారం రామగుండం నియోజవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్.రాజశేఖర్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అంతర్గాం మండలం గోలివాడ గ్రామంలో క్రీడాప్రాంగణం, అంబేద్కర్ చౌరస్తాలో మైదానంలో రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభానికి చేస్తున్న ఏర్పాట్లను స్థానిక, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ అంతర్గాం మండలం ముర్మూరు ప్రాంతంలో ఎస్సారెస్పీ కాల్వలు 17ఎల్, 27 ఎల్ క్రింద పాలకుర్తి ,అంతర్గం మండలంలో ఉన్న 13,386 ఎకరాల చివరి ఆయకట్టు భూములకు స్థిరీకరణ కోసం నిర్మించిన రామగుండం ఎత్తిపోతల పథకం పూర్తయిందని,ఈ ప్రాజెక్టును నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభిస్తారని కలెక్టర్ తెలిపారు.ఆగస్టు 3న పెద్దపల్లి జిల్లాలో నీటిపారుదలశాఖ మంత్రి వర్యులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఇతర మంత్రుల పర్యటనకు అవకాశం ఉందని, రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభం, నూతన రేషన్ కార్డుల పంపిణీ,మహిళా శక్తి సంబరాలు వంటి కార్యక్రమాలను ఒకేచోట నిర్వహించేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, ఈఈ ఎల్లంపల్లి స్వామి, తహసిల్దారులు రవీందర్, ఈశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# తాటి చెట్టు పైనుంచి పడి గీతకార్మికుడికి తీవ్రగాయాలు

**రామడుగు(జనంసాక్షి):** రామడుగు మండలం కొక్కెరకుంట గ్రామానికి చెందిన పొన్నం తిరుపతి గౌడ్ (48) తన వృత్తిలో భాగంగా బుధవారం తాటి చెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు జారిపడి గాయపడ్డాడు. దీంతో తోటి గీత కార్మికులు అతడిని జిల్లా కేంద్రంలోని హాస్పిటల్‌కు తరలించారు. కుటుంబంలోని ఒకే ఆదాయ మార్గంగా ఉన్న తిరుపతి గౌడ్ గాయపడటంతో దిక్కుతోచని స్థితిలో ఆ కుటుంబం ఉంది సంబంధిత అధికారులు, ప్రభుత్వం ద్వారా తిరుపతికి అవసరమైన వైద్య సహాయం అందించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# రాజరాజేశ్వర నిత్యాన్నదానానికి రూ. లక్ష విరాళం



**వేములవాడ (జనంసాక్షి):** వేములవాడ రాజరాజేశ్వర నిత్యాన్నదానానికి హన్మకొండకు చెందిన పావని,ప్రతాప్ దంపతులు రూ.లక్ష విరాళం అందజేశారు. అంతకుముందు రాజరాజేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి జి. శ్రవణ్ కుమార్, డొనేషన్ కౌంటర్ క్లర్క్ రుద్ర సమీరలు పాల్గొన్నారు. అన్నదానానికి విరాళం అందజేసిన దాతలకు కార్యనిర్వహణాధికారి ధన్యవాదాలు తెలియజేశారు.

# వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన

గోదావరిఖని, జనంసాక్షి: పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత ధ్యేయంగా నిర్వహిస్తున్న వందరోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతానికి పూర్తి సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేయడంతో పాటు 100 ఆకారంలో నిలిచి ఈ కార్యక్రమానికి మద్దతుగా నిలిచారు.సప్తగిరికాలనీలోని జ్యోతిభాపూలే బిసి బాలుర పాఠశాల విద్యార్థులు.బుధవారం వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది ఈ పాఠశాలను సందర్శించి వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సంధర్భంగా విద్యార్థులు వరుసలో నిలిచి వినూత్నంగా 100 ఆకారాన్ని ప్రదర్శించారు.కాగా వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా అశోక్‌నగర్,గాంధీనగర్‌లలో మురుగు నీటి కాలువల్లో పూడిక తొలగించారు.సెవెన్ ఎల్ఇపి కాలనీ రైల్వేలైన్,ఇందిరానగర్ రోడ్డులో పిచ్చిచెట్లు తొలగించారు.మాతంగికాలనీలో మొక్కలు నాటారు.వివిధ చోట్ల మంచి నీటి స్వచ్ఛత పరీక్షలు నిర్వహించారు.శిథిల భవనాలు ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేశారు.ఆస్తి పన్ను సరి చేయడానికి క్షేత్ర స్థాయిలో తిరుగుతూ భవనాల ప్రస్తుత కొలతలు నమోదు చేశారు. ఈ కార్యక్రమాలను నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి పర్యవేక్షించగా,ఆర్ఐ శంకర్‌రావు,సానిటరీ ఇన్‌స్పెక్టర్లు కిరణ్, నాగభూషణం, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, మెప్మా సిఓ శ్వేత, వార్డు అధికారులు , సానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధిలో ముందుంటాం

**వేములవాడ గ్రామీణం, జూలై 30 (జనంసాక్షి):** వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గోదాంను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ప్యాక్స్ చైర్మన్, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతి రెడ్డి తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రైతుల అభివృద్ధిలో ముందుంటామని, వారి కోసం ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు వెచ్చించి సహకరిస్తామన్నారు. అనంతరం ఏనుగు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ సహకార సంఘాలు రైతుల పక్షాన పని చేస్తాయని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సహకార సంఘాల ద్వారా ప్రత్యేక నిధులు కేటాయించి గోదాములను ఏర్పాటు చేసుకుంటున్నామన్నారు. సహకార సంఘాల ద్వారానే రైతులకు మేలు జరుగుతుందన్నారు. శాత్రాజ్ పల్లి, వట్టెంల, చెక్కపల్లి వేములవాడ, నూకలమర్రి గ్రామాలలో గోదాములను పూర్తి చేసుకొని రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చామని, త్వరలో అర్బన్ మండలంలోని మారుపాక గ్రామంలో నిర్మాణంలో ఉన్న గోదామును ప్రారంభోత్సవం చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు, పాల్గొన్నారు.



## ట్రాన్స్ ఫార్మార్ మరమ్మత్తు కేంద్రం ప్రారంభం

**పిట్లం,జూలై30,(జనంసాక్షి)** : వినియోగదారులకు వేగంగా సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ఎస్పిఎం కేంద్రాన్ని ప్రారంభించినట్లు కామారెడ్డి విద్యుత్ శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ శ్రావణ్ కుమార్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలో ట్రాన్స్ఫార్మర్ మరమ్మతుల కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.అనంతరం మాట్లాడుతూ పెద్ద కొడప్గల్,నిజాంసాగర్,మహమ్మద్ నగర్ మండలాల రైతులు ట్రాన్స్ఫార్మర్ చెడిపోతే దానిని,బాన్సువాడ సెంటర్కు తీసుకెళ్లి మరమ్మతులు చేయడం వల్ల ఆలస్యం అవుతుంది అని గుర్తించి,పిట్లం మండల కేంద్రంలో ఈ కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.మండలాల వినియోగదారులు,రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎంఆర్టి నాగరాజు,ఏడి అరవింద్,రమేష్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



## పింఛన్ల పంపిణీలో కొత్త విధానం

- బయోమెట్రిక్ స్థానంలో ఫేస్ రికగ్నిషన్
- ఆధార్ ఫోటోలతో సరిపోల్చేందుకే కొత్త యాప్

**పిట్లం,జూలై30,(జనంసాక్షి)** : బయోమెట్రిక్ విధానంలో వేలిముద్రలు పడకపోవడంతో పింఛన్ తీసుకోవడానికి ఇబ్బందులు పడుతున్న వృద్ధుల కోసం,ప్రభుత్వం కొత్త విధానాన్ని తీసుకువచ్చింది.ఇక నుండి ఫేస్ రికగ్నిషన్(ముఖ చిత్రం) ద్వారా పింఛన్ల చెల్లింపు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.బుధవారం మండల పరిధిలోని కారేగాం గ్రామంలో వృద్ధులకు ముఖ చిత్రం ద్వారా పింఛన్లు పంపిణీ చేసినట్లు బిపిఎం గోవింద్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వృద్ధులకు వేలు ముద్రలు పడక ఇబ్బందులు పడటం వల్ల ప్రభుత్వం కొత్త విధానానికి శ్రీకారం చుట్టింది అని అన్నారు.ఈ విధానం ద్వారా వేలిముద్రలు లేకుండ, పింఛన్ లబ్ధిదారులకు పింఛన్లు అందచేస్తున్నామని అన్నారు.ఫేస్ రికగ్నిషన్ కాకపోతే పాత విధానంలో పింఛన్లు పంపిణీ చేస్తామని అన్నారు.



# అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్న భర్తను హత్య చేయడానికి సుపారి ఇచ్చిన భార్య

**నాగిరెడ్డిపేట్,జూలై 30 (జనంసాక్షి):** అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్న భర్తను హత్య చేయడానికి సూపరీ ఇచ్చింది ఓ భార్య.చివరికి గాయాలతో భర్తప్రాణాలు దక్కించుకోగా..భార్య సహ ప్రియుడు,మరో ముగ్గురు కటకటాల పాలయ్యారు.అరెస్ట్ అయినవారిలో ఒక మైనర్ కూడా ఉన్నాడు. హత్య ప్రయత్నంకి సంబంధించిన వివరాలను మంగళవారం ఎల్లారెడ్డి డిఎస్పీ శ్రీనివాసరావు ఎల్లారెడ్డి మండల కేంద్రంలో వెల్లడించారు.డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం నాగిరెడ్డిపేట్ మండలం చిన్న ఆత్మకూర్ గ్రామానికి చెందిన ఆశావర్కర్ సంపూర్ణకు అదే గ్రామానికి చెందిన జాన్సన్ అనే వ్యక్తితో అక్రమ సంబంధం ఏర్పడింది.తన సంబంధానికి భర్త రవి అడ్డుగా ఉన్నాడని అతడిని అడ్డు తొలగించుకునేందుకు ప్రియుడితో కలిసి భర్త హత్యకు కుట్రచేసింది.ఈ క్రమంలో ప్రియుడు జాన్సన్కు భర్త పాస్ పోర్ట్ సైజ్ ఫోటో ఇచ్చి హత్య చేసినవారికి లక్ష రూపాయలు నగదు సుపారి ఇవ్వాలని సూచించింది.దానితో జాన్సన్ తన స్నేహితుడైన తాండూర్ గ్రామానికి చెందిన చాకలి రాజు,చిన్న ఆత్మకూర్ గ్రామానికి చెందిన నవీన్తో పాటు మరో 10 కూడా మైనర్ బాలుడిని హత్య చేయడానికి ఒప్పించాడు.పథకం ప్రకారం సంపూర్ణ భర్త రవికి డబ్బులు అప్పుగా ఇస్తానని ఆశ చూపిన జాన్సన్ అతడిని ఈనెల 24న పెద్దారెడ్డి గ్రామ దంపుయార్డు వద్దకు తీసుకెళ్లారు.అక్కడ మద్యం సేవిస్తున్న సమయంలో రాజు అనే వ్యక్తి రవి తలపై సుత్తితో బాదాడు.దీనితో రవి వారినుండి తప్పించుకొని ఆత్మకూరు గేటు సమీపంలోని ఒక ఫామ్ హౌస్ వైపుకు పారిపోయాడు.జాన్సన్ అతడిని వెంబడించి మరొకసారి దాడికి పాల్పడ్డాడు.అయినా తప్పించుకొని రవి ఫామ్ హౌస్ లోపలికి పారిపోయి ప్రాణాలను దక్కించుకున్నాడు.బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టి హత్యకు కారణమైన భార్యతో సహా ప్రియుడు మరో ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు డిఎస్పి తెలిపారు. నిందితుల నుండి హత్యకు ఉపయోగించిన సుత్తి,రక్తపు మరకలు ఉన్న దుస్తులు,ముగ్గురి మొబైల్స్, రెండు బైకులు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో సదాశివనగర్ సిఐ సంతోష్ కుమార్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.




## కాంగ్రెస్ పార్టీ కమాన్‌పూర్ మండల అధ్యక్షుడిగా సయ్యద్ అన్వర్

**మంథని, జూలై 30, (జనంసాక్షి)** : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మండల కన్వీనర్గా బాధ్యతలు నిర్వహించిన ఎస్ఎస్ అన్వర్ నియమితులైనారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ బుధవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. సయ్యద్ అన్వర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా నియామకం కావడం పట్ల మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కొలిపాక సుజాత, కాంగ్రెస్ నాయకులు అంబీరు శ్రీనివాస్, ముత్యాల దామోదర్, చిన్నారావు, జంగిలి కుమార్ ఉన్నారు.



# గిరిజన గురుకుల పాఠశాలను సందర్శించిన విద్యార్థి సంఘాల నాయకులు

**నిజామాబాద్ జిల్లా బ్యూరో జూలై 30 (జనంసాక్షి)** : కామారెడ్డి జిల్లా నసుర్లలాబాద్ మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని వసతులను విద్యార్థి సంఘం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు(ఎస్) జిల్లా అధ్యక్షులు ఎన్.బాల్ రాజ్, తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ టీఎస్పీ జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్లు మాట్లాడుతూ, విద్యార్థులకు ప్రభుత్వం ప్రకటించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని ప్రతిరోజు అందించాలని వివరించారు. విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత విషయంలో రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. గిరిజన గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించేటట్లుగా స్థానిక వైద్య సిబ్బంది విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. వర్షాకాలం కావున సీజనల్ వ్యాధులు రాకుండా విద్యార్థులకు ఎప్పటికప్పుడు హెల్త్ చెకప్ చేస్తూ పాఠశాల వెలుపల బయట ప్రిమిసెస్ లో ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అక్కడ ఉన్నటువంటి వైద్య సిబ్బంది విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని తెలియజేశారు. అలాగే గిరిజన పాఠశాలలో విద్య ప్రమాణాన్ని పెంచాలని ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని విద్యార్థులకు చదువుతోపాటు మానసిక క్రీడలను ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పి డి ఎస్ యు (ఎస్) నాయకులు ఎన్. సాయిబాబా, ఆర్. ప్రశాంత్, టీఎస్పీ నాయకులు ఆదర్శ్ కుమార్ గురుకుల పాఠశాల యొక్క విద్యార్థులు మరియు ప్రిన్సిపాల్ మాధవరావు, వసతి గృహాధికారిని రాధా పాల్గొన్నారు.



## ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన

**పిట్లం,జూలై30,(జనంసాక్షి)** : అయిల్ ఫామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు పొందవచ్చు అని ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు బుధవారం మండల పరిధిలోని కంబాపూర్ గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఉద్యానవన శాఖ అధికారి సుమన్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎకరానికి 50మొక్కలు అంతర పంట సాగుచేసే రైతులకు ఎకరానికి 4200చొప్పున 4సంవత్సరాల వరకు ఇస్తున్నట్లు తెలిపారు.ఈ పంటకు నీరు అందించడానికి డ్రిప్ ఇరిగేషన్ 90శాతం రాయితీపై ఇస్తున్నట్లు తెలిపారు.50శాతం రాయితీ కింద మల్చింగ్,ఉల్లి పంటకు మెయింటెనెన్స్ ఇస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫామ్ మేనేజర్ మోహన్,ఫీల్డ్ అధికారి హమీద్,వికాస్ పాల్గొన్నారు.



# ఆగస్టు 5 నుంచి ఆదివరాహస్వామి జయంతోత్సవాలు

**మంథని, జూలై 30, (జనంసాక్షి)** : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఆదివరాహస్వామి జయంతి ఉత్సవాలకు భక్తులు భారీ ఎత్తున తరలిరావాలని ఆలయ ఈవో కాంతారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు కల్వకుంట్ల వరప్రసాద చార్యులు కోరారు. ఈ మేరకు బుధవారం ఆదివరాహస్వామి ఆలయ ప్రాంగణంలో స్వామి వారి జయంతి ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆగస్టు 5 నుండి 7వ తేదీ వరకు ఆదివరాహ స్వామి జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ జయంతి ఉత్సవాలకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణలోని నలుమూలల నుండి భక్తులు భారీ సంఖ్యలో హాజరై విజయ వంతం చేయాలని కోరారు. మూడు రోజులపాటు నిత్యభిషేకం ఆది వరాహ.. హవనము, భూ ఆదివరాహ స్వామి వారి కళ్యాణోత్సవం వివిధ కార్యక్రమాలు మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రామానుజ, కల్వల సంతు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ఆత్మహత్య

కొడుకు కోడళ్ళ మధ్య ఏర్పడిన మనస్పర్థల పంచాయతీ విషయంగా (టి జి. జెన్ కో )ఉద్యోగి రాజన్న ఉరివేసుకొని ఆత్మహత్య





**పెద్దపల్లి,జూలై 30(జనంసాక్షి) :** కొడుకు కోడలు మధ్య ఏర్పడిన మనస్పర్ధాల పంచాయితీ విషయంలో జెన్ కో ఉద్యోగి ఉరి వేసుకొని ఆత్మహత్య.వివరాల్లోకి వెళితే పెద్దపల్లి పట్టణానికి చెందిన మేదుదుల రాజన్న తండ్రి లక్ష్మయ్య, 49సం,, లు, యాదవ అను అతడు కాచాపూర్ గ్రామ శివారులోని టీజీ జెన్కో కి సంబంధించిన 14వ మైల్ మినీ హైడల్ ప్రాజెక్ట్ పవర్ ప్లాంట్ లో జూనియర్ ప్లాంట్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నాడు, అతనికి ఒక కొడుకు ఒక కూతురు సంతానం కాగా అతని కొడుకు అయిన సాయికుమార్ 2020 సంవత్సరంలో మేకల కావ్య అనుఅమెను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు వారికి మూడు సంవత్సరాల కొడుకు సంతానం. సాయికుమార్ ఎంబీఏ చదవడానికి 2022 సంవత్సరంలో (యు కె)దేశానికి వెళ్లి చదువు అయిపోయిన తర్వాత 2024 లో ఇండియా తిరిగి వచ్చిఅతను యూకే లో ఉన్న సమయంలో తన భార్య అయిన కావ్య ఆమె యొక్క తల్లిదండ్రులతో కలిసి ఉండి సాయికుమార్ తిరిగి వచ్చిన తర్వాత కూడా ఆమె అత్తగారింటికి రాకుండా ఆమె తల్లిదండ్రులతోనే ఉంటుండగా ఇరువురి భార్యాభర్తల మధ్య మనస్పర్దలు ఏర్పడి పంచాయతీలు జరుగుతున్నాయి.అట్టి కారణంగా మనస్థాపని గురైన రాజన్న బుధవారం ఉదయం సమయంలో తను పనిచేస్తున్న పవర్ ప్లాంట్ లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి భార్య అయినా మేదుదుల కవిత ఇచ్చిన దరఖాస్తు మేరకు జూలపల్లి ఎస్ ఐ. సిహెచ్ సనత్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నేడు పదవి విరమణ చేయనున్న
# సీఈవో బొంగోని శంకరయ్య గౌడ్

**- హాజరుకానున్న ఎమ్మెల్యే విజయరమణారావు,కొండూరి రవీందర్రావు**



**సుల్తానాబాద్,జూలై 30 (జనంసాక్షి) :** నేడు కనుకుల ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం సీఈవో బొంగోని శంకరయ్య గౌడ్ పదవి విరమణ కార్యక్రమంకనుకుల గ్రామంలోని గోపికృష్ణ ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తో పాటు కొండూరి రవీందర్రావు, మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామకృష్ణారెడ్డి, దాసరి మనోహర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కోట వీణ రాజమల్లారెడ్డిలతోపాటు సహకార సంఘాల అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రూప్ సింగ్ తో పాటు జిల్లా అధ్యక్షులు విక్రమ్, మండలంలోని సింగిల్ విండో చైర్మన్లు సహకార సంఘం పరిధిలోని వివిధ గ్రామాల రైతులు హాజరుకానున్నారు. కాగా బొంగోని శంకరయ్య గౌడ్ రాష్ట్ర సీఈఓ ల అసోసియేషన్ సంఘానికి రాష్ట్ర అధ్యక్షులుగా వ్యవహరించారు. నేడు పదవి విరమణ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు.

## నేడు ఎంపీసీ బైపీసీ మిగిలిన సీట్లకుస్పాట్ కౌన్సిలింగ్



**సుల్తానాబాద్,జూలై 30 (జనంసాక్షి) :** నేడువట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో ఇంటర్ మీడియట్ 2025-2026 మొదటి విద్యా సంవత్సరానికి ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో మిగిలిన ఖాళీలను భర్తీ చేయడం కోసం ఈ నెల 31 తేదీన స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లుఇంచార్జి ప్రిన్సిపల్ సూర్య ప్రకాష్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సుల్తానాబాద్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇదివరకే దరఖాస్తు సమర్పించిన విద్యార్థులు కూడా ఈ స్పాట్ కౌన్సిలింగ్ కు హాజరు కావచ్చునని ప్రిన్సిపల్ స్పష్టం చేశారు.విద్యార్థులు తమ అన్ని అర్హతలను తెలియజేసే సర్టిఫికెట్లతో ఈ నెల 31 తేదీన ఉదయం 9 గంటలకు గురుకుల జూనియర్ కళాశాలలో హాజరుకావాలని ఆయన వివరించారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యార్థుల దరఖాస్తులను రిజిస్ట్రేషన్ చేస్తారని, మధ్యాహ్నం 2 గంటల తర్వాత, మెరిట్ లిస్టు ప్రకటించి, వెంటనే కౌన్సిలింగ్ నిర్వహించి, సీట్లు కేటాయిస్తారని తెలిపారు. అడ్మిషన్లన్నీ రిజర్వేషన్ ప్రకారం, పదవ తరగతిలో వచ్చిన మార్కుల ప్రాతిపదికన కేటాయించ బడతాయన్నారు.ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం స్పాట్ అడ్మిషన్ కొరకు దరఖాస్తు చేసుకునే విద్యార్థుల అర్హతలు మార్చి 2025 సంవత్సరంలో నిర్వహించిన పదవ తరగతి పరీక్షలలో ఒకే ప్రయత్నంలో ఉత్తీర్ణులై ఉండాలి, విద్యార్థులు తమ స్వంత జిల్లా/ఉమ్మడి జిల్లాలో దరఖాస్తు చేసుకోవాలి, పదవ తరగతి తెలుగు మీడియంలో చదివిన విద్యార్థులు కూడా ఇంగ్లీష్ మీడియం కళాశాలల్లో దరఖాస్తు చేసుకోవచ్చు, పదవ తరగతి మార్కుల మెమో, అవసరమైన సర్టిఫికెట్ లన్నీ కౌన్సిలింగ్ సమయంలో సమర్పించాలి.దరఖాస్తు చేసుకొనే విద్యార్థి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతంలో సంవత్సరానికి రూ. 2,00,000, గ్రామీణ ప్రాంతంలో రూ. 1,50,000 మించకూడదు, ఇందుకు సంబంధించిన ఆదాయ ధృవీకరణ పత్రాన్ని 2025 జనవరి 1 వ తేదీన లేదా అంతకుముందు తేదీలో తహశీల్దార్ జారీ చేయాలి, విద్యార్థుల వయస్సు 2025 ఆగస్టు 31 తేదీ నాటికి 17 సంవత్సరాలు మించకూడదు, ఈ విషయంలో ఎస్సీ విద్యార్థులందరికీ ఒక సంవత్సరం సడలింపు ఇవ్వబడుతుంది.



## పెద్దపల్లి లేబర్ అధికారిని బదిలీ చేయాలి

**కార్మిక సంఘాల నాయకుల డిమాండ్**

**పెద్దపల్లి,జూలై 30(జనంసాక్షి) :** పెద్దపల్లి అసిస్టెంట్ లేబర్ అధికారి హేమలతను తక్షణమే బదిలీ చేయాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు కార్మిక శాఖ ఉన్నతాధికారులకు పిర్యాదు చేసినట్లు బొంకూరి కైలాసం తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని వివిధ మండలాల పరిధిలో భవన నిర్మాణ కార్మికులు ఉన్నారని, వారికి లేబర్ కార్డులు ఇవ్వడంలో ఇక్కడి అసిస్టెంట్ లేబర్ అధికారి ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. లేబర్ కార్డులు ఇవ్వకపోవడంతో ఎందరో అసంఘటిత రంగ కార్మికులకు అన్యాయం జరుగుతోందని, లేబర్ కార్డుల ద్వారా రావాల్సిన బెనిఫిట్స్ అందడం లేదన్నారు. హేమలత బదిలీ చేసేవరకు పోరాడుతామని అందుకు గాను కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కమిటీ మెంబర్లుగా బొంకూరి కైలాసం, కన్నం లక్ష్మణ్, శంకరపల్లి లక్ష్మణ్,కోటగిరి పాపయ్య, బొంకూరి రాములు, అద్మూరి ఈశ్వర్, పెర్క రాజేందర్, కత్తెరపాక ఎల్లయ్య, ఉప్పులేటి మొండయ్య,ఆరేపల్లి క్రాంతి కుమార్ లను ఎన్నుకున్నారు.

## పోలీసులపై కలెక్టరుకు పిర్యాదు

**సుల్తానాబాద్ సీఐ, ఎస్ఐలపై చర్యలు తీసుకోవాలి**




**సుల్తానాబాద్,జూలై 30(జనంసాక్షి) :** సుల్తానాబాద్ మండలం రేగడిమద్దికుంటకు చెందిన ఎరుకొండ వినోద్ ను సుల్తానాబాద్ సీఐ, ఎస్ఐ అకారణంగా కొట్టారని అతని తల్లి ఏరుకొండ సరోజన బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పిర్యాదు చేశారు. అనంతరం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వినోద్ భార్య హర్షిత, కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడారు. భూమి గెట్ల వివాదంలో పోలీసులు వినోద్ ను తీసుకెళ్ళి తీవ్రంగా కొట్టారని విలపించారు. విచక్షణ రహితంగా వినోద్ ను కొట్టిన సుల్తానాబాద్ సీఐ, ఎస్ఐ పై చట్టపరమైన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు.

**ఆగస్టు 2న మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కి**

# ఆత్మీయ పౌర సన్మానం

## విజయవంతం చేయండి: సజ్జద్

**సుల్తానాబాద్,జూలై 30(జనంసాక్షి) :** ఆగస్టు రెండున పెద్దపల్లి ఎంబీ గార్డెన్ లో రాష్ట్ర కార్మిక ఉపాధి భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి ఆత్మీయ పౌర సన్మానం చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు సజ్జద్ తో పాటు ఉ నుకొండ శ్రీధర్, గుమ్మడి కుమారస్వామి, బొల్లం లక్ష్మణ్ తదితరులు పేర్కొన్నారు. మాల సంఘం ఆధ్వర్యంలో జరిగే పౌర ఆత్మీయ సన్మానానికి జిల్లాలోని మాలలందరూ వివేక్ వెంకటస్వామి అభిమానులు పార్టీ శ్రేణులు,హాజరై విజయవంతం చేయాలన్నారు.



# లయన్స్ క్లబ్ చే పునరావాస కేంద్రంలో అన్న వితరణ

**పూర్వ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని**



**సుల్తానాబాద్,జూలై 30(జనంసాక్షి) :** జిల్లా లయన్ గవర్నర్ పిలుపుమేరకు సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం పూర్వ ఇంటర్నేషనల్ డైరెక్టర్, లయన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక వికాసం వికలాంగుల పునరావాస కేంద్రంలోని చిన్నారులకు క్లబ్ ప్రతినిధులచే అన్న వితరణ చేశారు.ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ ద్వారా బాబురావు నిరుపేదలకు, బడుగు, బలహీన వర్గాలకు తన సొంత డబ్బును పలుమార్లు విరాళంగా అందజేసి, అనేక సేవా కార్యక్రమాలతో సమాజ అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. రాబోయే కాలంలో లయనిజంలో వారు ఉన్నత పదవులు చేపట్టి, పేద ప్రజలకు మరిన్ని సేవలు అందించే శక్తిని భగవంతుడు వారికి ప్రసాదించాలని, నిండు నూరేళ్ళు, సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, లయన్స్ 320జి జి.ఈ.టి కో-ఆర్డినేటర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జోన్ చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా కో-ఆర్డినేటర్లు మాటేటి శ్రీనివాస్, జూలూరి అశోక్, సభ్యులు పూసాల సాంబమూర్తి, దీకొండ భూమేష్, తమ్మనవేని సతీష్, ఏనుగు నరేందర్ రెడ్డి,పునరావాస కేంద్రం బాధ్యులు శ్రీనివాస్, కళ్యాణి లతో పాటు చిన్నారులు పాల్గొన్నారు.

# పట్టపగలే వెలుగుతున్న విధి దీపాలు



**ముత్తారం జూలై 30(జనంసాక్షి) :** పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం కేషన్ పల్లి గ్రామంలో పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్న పట్టిచుకొనే నాధుడు లేడా? వీధి దీపాలు వెలుగుతున్న అధికారులు.మాకు సంబంధంలేదు అన్నట్లు చూస్తున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామంలో పర్యవేక్షణ కరువై వారి నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతున్నా విధి దీపాలు.దీంతో విలువైన విద్యుత్ వృధా అవుతుందన్న విమర్శలు ప్రజల నుంచి వెల్లువెత్తుతున్నాయి.వీధి దీపాల నిర్వహణలో ఉన్న సమస్యలను.గ్రామ పంచాయితీ కార్యదర్శి, విద్యుత్ అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు.గ్రామంలో కొన్ని చోట్ల మొదలే వెలుగకా పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.మరి కొన్ని చోట్ల వీధి దీపాలు నిరంతరం పగలు రాత్రి తేడా లేకుండా వెలుగుతుండంతో వందలాది యూనిట్ల విద్యుత్ వృధా అవుతుందాని పలువురు పేర్కొన్నారు.దీని పై సంబంధిత అధికారులు స్పందించి గ్రామాల్లో ఉన్నా విద్యుత్ సమస్యలు తొలగించి వీధిలైట్లకు ప్రత్యేక స్విచులు ఏర్పాటు చేయాలని గ్రామా ప్రజలు కోరుతున్నారు.

పవర్లు పరిశ్రమ లోని విద్యుత్ సమస్యలపై ఎమ్మెల్యే కేటీఆర్ స్పందించాలి.

### చేనేత పవర్లూమ్ కార్మిక

# సంఘం రాష్ట్ర అధ్యక్షులు పంతం రవి




**రాజన్న సిరిసిల్ల బ్యూరో జులై 30 (జనంసాక్షి) :** సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు సంబంధించి విద్యుత్ బిల్లుల వ్యవహారం ఇబ్బందిగా మారిందని చేనేత, పవర్లూమ్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పంతం రవి అన్నారు. బుధవారం సిపిఐ కార్మిక భవన్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిరిసిల్ల పవర్లూమ్ పరిశ్రమలో విద్యుత్ కు సంబంధించి బ్యాక్ బిల్లింగ్ పేరుతో అధికారులు వేధిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంలో సిరిసిల్ల శాసనసభ్యులు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జోక్యం కలిగించుకొని బ్యాక్ బిల్లు వసూలు చేయకుండా సేస్ అధికారులను అదుపు చేయాలని కోరారు. బ్యాక్ బిల్లింగ్ కొనసాగిస్తే పరిశ్రమ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని ఆరోపించారు. అసలే సమస్యల్లో ఉన్న పరిశ్రమపై'బ్యాక్ బిల్డింగ్ పేరుతో మరింత బారంబోపే చర్యలకు అడ్డుకట్ట వేసేలా చూడాలని స్థానిక శాసనసభ్యులు కేటీఆర్ను కోరారు. సమావేశంలో పలువూరు నాయకులు పాల్గొన్నారు.

### ప్రాథమిక సహకార సంఘం తాండూర్

# కిచ్చన్నపేట సొసైటీలో సీసీ కెమెరాలు ఏర్పాటు



**నాగిరెడ్డిపేట్,జులై 30 (జనంసాక్షి):** మండలంలోని తాండూర్ ప్రాథమిక సహకార సంఘం కిచ్చన్నపేట సొసైటీలో ఆరు సీసీ కెమెరాలు బుధవారం ఏర్పాటు చేయడం జరిగింది.స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ సొసైటీ పాలకవర్గం ఆధ్వర్యంలో రిబ్బన్ కట్ చేసి సీసీ కెమెరాలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై భార్గవ్ గౌడ్ మాట్లాడుతూ సీసీ కెమెరాలు ప్రతి గ్రామానికి ఎంతో ముఖ్యమని దొంగతనాలను,ఇతర సంఘటనలను తెలిపారు.ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని,కావున ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలనన్నారు.ఈ సందర్భంగా సొసైటీ పాలకవర్గం స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ఆకిడి గంగారెడ్డి,ఉపాధ్యక్షులు మిద్దె బాబురావు,డైరెక్టర్లు జయరాజు,కిషన్ నాయక్, విజయ్ కుమార్,బన్సీ, హనుమ సొసైటీ సిబ్బంది మురళి,సాయిలు, రాములు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం



**చొప్పదండి, జూలై 30 (జనంసాక్షి ):** ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఆ దిశగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. చొప్పదండి పట్టణంలోని ఎస్ ఆర్ ఆర్ గార్డెన్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి రేషన్ కార్డ్ మంజూరి పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా,ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డుల ఊసే లేకుండా పేదోళ్ల పొట్ట కొట్టారని, ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వకుండా నియంత పరిపాలన కొనసాగించారన్నారు. కానీ మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వడమే కాకుండా పేదోడి కడుపు నింపాలన్న సంకల్పంతో సన్న బియ్యం పంపిణీ చేస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియని ఇంకా ఎవరైనా అర్హులు ఉన్నట్లయితే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం 38 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సివిల్ సప్లైఅధికారులు, రెవెన్యూ అధికారులు, మండల పరిషత్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భాషా సామర్థ్యాల పెంపునకు కృషిచేయాలి



**భీమారం, జులై 30(జనంసాక్షి):** విద్యార్థులలో కనీస భాషా సామర్థ్యాల పెంపునకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ఆ దిశగా భాషోపాధ్యాయులు కృషి చేయాలని భీమారం మండల విద్యాధికారి వై.మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల భీమారం నందు రాయికల్, మేడిపల్లి, భీమారం మండలాల పాఠశాల సముదాయం తెలుగు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తెలుగును సరిగా చదవలేకపోతున్నారని, రాయలేకపోతున్నారని అన్నారు. ప్రధానోపాధ్యాయులు జి.వెంకటరమణ, సీనియర్ ఉపాధ్యాయులు జవ్వాజి అశోక్ గారు మాట్లాడుతూ విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు తక్కువగా ఉన్నాయని భాషాభివృద్ధికి తగువ్యూహాలు రూపొందించుకోవాలని సూచించారు.సీనియర్ తెలుగు ఉపాధ్యాయులు మోతుకుల నారాయణ గౌడ్ చెరుకు మహేశ్వర శర్మ లు మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరంలో ఇది మొదటి సమావేశమని సమావేశం ఎజెండా వివరించారు.ఐయఫ్ పి ప్యానెల్ వినియోగించి పిల్లల్లో భాషాభివృద్ధికి పెంచాలని కోరారు.తెలుగు ధారాళంగా చదవడం అర్థం చేసుకుని ప్రతిస్పందించడం అవగాహన ప్రతిస్పందన వంటి సామర్థ్యాలు వారిలో ప్రశ్నించే తత్వం పెంచడానికి భాషోపాధ్యాయులమైన మనమందరం విశేషం గా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్ రాపర్తి సతీష్,బర్ల నారాయణ ,రాయికల్, మేడిపల్లి, భీమారం మండలాల ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు చెరుకు సంధ్యారాణి, సంద రాజేందర్, నరేందర్ సముద్రాల లక్ష్మి , చెరుకు మహేశ్వర శర్మ సిద్దె గంగారాజం గాజుల శ్రీనివాస్ సి.హెచ్ శైలజ పాల్గొన్నారు.

# టీజీవీపి అవిర్భావ దినోత్సవం సందర్భంగా జండా ఆవిష్కరణ




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 30 (జనంసాక్షి) :** తెలంగాణ విద్యార్థి పరిషత్ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో 13వ టీజీవిపి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా కామారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎండి సమీర్ మాట్లాడుతూ టీజీవీపీ తెలంగాణ రాష్ట్ర అభ్యుదయ తెలంగాణ ఉద్యమ సమయంలో విద్యార్థుల ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ అవిర్భవించిన సంఘం. 13 సంవత్సరాల కాలంలో టీజీవిపి న్యాయం కోసం, విద్యా రంగ అభివృద్ధి కోసం, విద్యార్థి హక్కుల కోసం తిరుగులేని పోరాటం చేసి తన ప్రత్యేకతను నిలబెట్టుకుందన్నారు.టీజీవీపీ ద్వారా పోరాడిన ప్రతి విద్యార్థి సమస్య ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ జాప్యం, కాలేజీల్లో అవకతవకలు, నకిలీ కాలేజీలు, నిరుద్యోగ సమస్యలు ఇవన్నింటిపై టీజీవీపి గళం విప్పి, కార్యాచరణ చేపట్టిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని అన్నారు. బుధవారం టీజీవిపి ఒక ఉద్యమ పుణ్యభూమిగా, యువత ఆశయాలకు ప్రతీకగా మారిందని. భవిష్యత్ లోనూ విద్యార్థుల సంక్షేమం కోసం మరింత బలంగా, సమర్థంగా ముందుకు సాగేందుకు మేము సిద్ధంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మోహన్, సాయి, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# ధర్నాకు భారీగా తరలి రావాలి



**రాజన్న సిరిసిల్ల బ్యూరో . జూలై 30 (జనంసాక్షి) :** ఈనెల 5వ తేదీ నుండి 7న దేశ రాజధాని ఢిల్లీలో జరిగే బీసీ ధర్నా కోసం కాంగ్రెస్ శ్రేణులు తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఓబిసి ఎంపీల పోరం కన్వీనర్ విహెచ్ హనుమంతరావు కోరారు. బుధవారం ఆయన సిరిసిల్లలో ఆకస్మికంగా పర్యటించారు. సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ జోడోయాత్ర ద్వారా దేశంలోని అన్ని వర్గాల ప్రజలను కలిసారని అన్నారు. బిసి కుల గణన చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి 42 శాతం బిసి రిజర్వేషన్లు అమలు కోసం అసెంబ్లీలో తీర్మానాన్ని ఆమోదించి కేంద్రానికి పంపించారని అన్నారు. దేశం మొత్తం కుల గణన చేపట్టాలని ప్రధాని మోడీని డిమాండ్ చేశారు. పలుమార్లు మోడీకి పత్రం అందజేశామని అన్నారు. బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ దేశ రాజధాని ఢిల్లీలో ఆగస్టు 5 నుండి 7 వరకు సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ ,బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ నాయకులు భారీగా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో నాగుల సత్యనారాయణ గౌడ్, సంగీతం శ్రీనివాస్ పాల్గొన్నారు.



## కథలాపూర్ మోడల్ స్కూల్ లో నూతన వంటశాలకు భూమి పూజ

**మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం 10 లక్షల నిధులు**

**కేంద్ర మంత్రి బండి సంజయ్ చోరవ తో నిధులు మంజూరు**

**కథలాపూర్,జూలై 30 (జనంసాక్షి)**

కథలాపూర్ మోడల్ స్కూల్లో బుధవారం రోజున నూతన వంటశాల నిర్మాణానికి భూమిపూజ చేసారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ చొరవతో వంటశాలకు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.10 లక్షలు విడుదల చేసారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రికి అలాగే నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ చెన్నమనేని వికాస్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనిత, మల్యాల మారుతి, గాంధారి శ్రీనివాస్, గడ్డం జీవన్ రెడ్డి, కల్లెడ ప్రసాద్,కాసోజి ప్రతాప్, రత్నాకర్,ప్రమోద్,సంతారం పాల్గొన్నారు.

## కల్యాణమస్తు షాపింగ్ మాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణ రావు

**సుల్తానాబాద్,జూలై 30(జనంసాక్షి) :**

పెద్దపల్లి పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ కల్యాణమస్తూ షాపింగ్ మాల్ ను సినిమా నటి అనన్య తో మరియు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే అనంతరం షాపింగ్ మాల్ యాజమాన్యనికి శుభాకాంక్షలు తెలిపిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు షాపింగ్ మాల్ యాజమాన్యం మరియు పట్టణ ప్రజలు మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ నుంచి టిఆర్ఎస్ లోకి చేరిక

**సదా శివనగర్ జూలై 29 (జనంసాక్షి)**

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం మల్లుపేట గ్రామానికి చెందిన మాజీ సొసైటీ డైరెక్టర్ మాజీ గ్రామ రైతుబంధు అధ్యక్షుడు ఆకారం హనుమాన్లు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి టిఆర్ఎస్ చేరారు బుధవారం ఉమ్మడి సదాశివ నగర్ మండలం మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ నుంచి టిఆర్ఎస్ పార్టీలో చేరారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో రైతులకు 24 గంటల విద్యుత్తు రైతుబంధు రైతు బీమా లాంటి పథకాలు అమలు చేశారని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం సరిగా అమలు చేయడం లేదని ఆయన ఆరోపించారు. గతంలో పేదలకు సర్కార్ దావఖానాలు ఉచిత ప్రసూతి చేసి కెసిఆర్ కిట్టు అందజేసి సర్కారు వాహనంలో ఇంటి వద్ద దించేవారని అటువంటి సౌకర్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది అన్నారు. కేసీఆర్ చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలే ప్రజలకు శ్రీరామరక్షని అందుకే మళ్ళీ టిఆర్ఎస్లోకి చేరుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో రామారెడ్డి మాజీ ఎంపీపీ నా రెడ్డి దశరథ్ రెడ్డి జిల్లా బీసీ నాయకులు సాయా గౌడ్, మల్లు పెట్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ

**మాజీ ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి, ఎంఎల్ఏ ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 30 (జనంసాక్షి)**

కామారెడ్డి మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సురేందర్ లు మాజీ ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు ఇటీవల మృతి చెందిన విషయం విధితమే కాగా బుధవారం ఆయన కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సులేందర్ పరామర్శించారు. గత 5 రోజుల క్రితం మృతి చెందిన మాజీ ఎంపీపీ ఆంజనేయులు ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఆయన వెంట బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, టిఆర్ఎస్ యువజన విభాగం పట్టణ అధ్యక్షులు చెలిమెల భానుప్రసాద్, బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధులు గైని శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్లేష్ యాదవ్, లద్దూరి కృష్ణ, ముఖిమ్, వెంకటి, సాయి సుమంత్, తో పాటు నాయకులు పాల్గొన్నారు.



**మేడిపల్లి బాలుర సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో**

## ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో స్పాట్ అడ్మిషన్స్

**మేడిపల్లి, జులై 30(జనంసాక్షి):**

కరీంనగర్, జగిత్యాల జిల్లా కు చెందిన పదవ తరగతి పాసైన విద్యార్థుల కు మేడిపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల (బాలుర) లో ఈనెల 31 (జులై) నాడు ప్రస్తుత విద్యా సంవత్సరానికి 2025 - 26 ఇంటర్మీడియట్లో స్పాట్ ప్రవేశాలు (అడ్మిషన్స్) చేపడుతున్నట్లు ప్రిన్సిపాల్ గారు తెలిపారు.

ఖాళీగా ఉన్న బైపిసి ,ఎంపీసీ గ్రూపుల్లో ఎంపికైన వారికి సీట్లు కేటాయిస్తామని తెలిపారు. పదో తరగతిలో 350 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులకు ఈనెల 31 న ఉదయం 9 గంటలకు నిర్వహించే స్పాట్ అడ్మిషన్లకు, ఒరిజినల్ సర్టిఫికెట్లు (అసలు ధ్రువీకరణ పత్రాలు)మూడు పాస్పోర్ట్ ఫోటోలు, మూడు సెట్ల జిరాక్స్ కాపీలతో హాజరుకావాలని తెలిపారు.

అదేరోజు సాయంత్రం నాలుగు గంటలకు అర్హుల జాబితాను ప్రకటిస్తారని వివరించారు. ఇలాంటి సదవకాశాన్ని విద్యార్థులు వినియోగించి కోవలసిందిగా తెలియజేయడం జరిగింది.

కావలసిన సర్టిఫికెట్లు

1) టిసి
2) పదవ తరగతి మార్కుల మెమో
3) స్టడీ లేదా బోనఫైడ్
4) క్యాస్ట్
5) ఇన్కమ్
(అర్బన్ విద్యార్థులకు రెండు లక్షలు రూరల్ విద్యార్థులకు లక్ష యాభై వేలు ఆదాయం కలిగి ఉండాలి )
6) రెసిడెన్సి సర్టిఫికెట్
7) ఫిజికల్ ఫిట్నెస్ సర్టిఫికెట్
8) ఆధారు, రేషన్ కార్డు జిరాక్స్.
9) తల్లి లేదా తండ్రి ఓటర్ కార్డ్ మరియు ఆధార్.

ప్రిన్సిపాల్, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల (బాలురు). మేడిపల్లి తెలిపారు.

## నాయిని రాజేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 30 (జనంసాక్షి)**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి బుధవారం కలిసారు. హైదరాబాద్ లోని వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్

నాయిని రాజేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని రాజేందర్ రెడ్డి కోరినట్లు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు,కామారెడ్డిలో పార్టీ పరిస్థితిని నాయిని రాజేందర్ రెడ్డి అడిగి తెల్సుకున్నారని తెలిపారు. కామారెడ్డి అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇవ్వాలని కోరగా సీఎం దృష్టికి తీసుకెళ్తానని, సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.



## ఆగస్టు 10 నాటికి జిల్లాలో మంజూరు చేసిన అభివృద్ధి పనులు ప్రారంభించాలి

**- పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ పై సమీక్ష నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి,జూలై 30(జనంసాక్షి) :**

ఆగస్టు 10 నాటికి జిల్లాలో ప్రతి పంచాయతీ రాజ్ ఏఈ పరిధిలో మంజూరు చేసిన అభివృద్ధి పనులు ప్రారంభించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.బుధవారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాబోయే 5 సంవత్సరాల వరకు ఎటువంటి పనులు చేపట్టాల్సిన అవసరం రాకుండా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ తరపున మంజూరు చేసిన అభివృద్ధి పనులు త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని, స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో కోడ్ ఇబ్బంది రాకుండా ముందస్తుగా పనులు గ్రౌండ్ చేసి పెట్టుకోవాలని, ఆగస్టు 10 నాటికి ప్రతి ఏఈ పరిధిలో మంజూరు చేసిన పనులు తప్పనిసరిగా ప్రారంభం కావాలని అన్నారు.జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మతు పనులు, సబ్ సెంటర్ భవనాలు, పాఠశాలల మరమ్మత్తు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల ,హాస్టల్స్ మరమ్మత్తు



పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, సిపిఓ రవీందర్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.